18 సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం 4 ఫిబ్రవరి 2025 పేజీలు : 12

### సేవాలాల్ మహారాజ్ 18వ వార్షిక వేడుకల్లో

# పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్


స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో ఆలయ ఫౌండర్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్ కుటుంబ సభ్యులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 03): వికారాబాద్ మండలం వెంకటాపూర్ తాండాలో జరిగిన శ్రీశ్రీశ్రీ జగదాంబ భవాని మాత, శ్రీ శ్రీ శ్రీ జగద్గురు సేవాలాల్ మహారాజ్ 18వ వార్షిక మహోత్సవంలో తెలం గాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. మిగతా 3లో

### నేటి చక్కని చదువు

# రేపటి చిన్నారుల భవిష్యత్తు

### శ్రీ హర్ష స్కూల్‌లో చిన్నారులకు అక్షరాభ్యాసం చేసిన సబితా ఇంద్రారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03):నేడు ఉపాధ్యాయులు చిన్నారులకు చక్కటి చదువు నేర్పిస్తే రేపటి భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకుంటారని మాజీమంత్రి, మహే శ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీ శ్రీ హర్ష టెక్నో స్కూల్ లో వసంత పంచమి సందర్భంగా స్కూల్ చైర్మన్ ఉస్కేమూరి నిరంజన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అక్షరాభ్యాస కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. మిగతా 2లో



### దుద్యాల మండల రైతులకు

# నష్టపరిహారంతో పాటు ఇంటి స్థలం

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి
- హకీంపేట్ రైతులతో చర్చలు సఫలం


రైతులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 03):పారిశ్రామిక పార్క్‌కు భూములను ఇచ్చేందుకు సమ్మతి ఇచ్చిన రైతులకు నష్ట పరిహారంతో పాటు అప్రూవ్ లేఅవుట్ ప్రకారం ఇంటి స్థలాలను ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో పారిశ్రామిక పార్క్ కోసం అసైన్డ్ భూములకు సంబంధించి దుద్యాల్ మండలం హకీమ్‌పేట్ గ్రామ రైతులతో కలెక్టర్ ప్రతీక్ జైన్ చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల ఉద్దేశించి కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... మిగతా 3లో


సమావేశంలో పాల్గొన్న హకీంపేట్ రైతులు.

# పందులకుంట ఎక్కడ...?

- మేడ్చల్ మండలంలో హైడ్రాకు తూట్లు - మొద్దు నిద్రలో సంబంధిత శాఖ అధికారులు - పందులకుంటలో జరిగిన కబ్జాలపై చర్యలు తీసుకోవాలి : గొంగళ్ల ప్రభాకర్ రెడ్డి

3లో


పందుల కుంటలో వర్షపు నీరు ఆగకుండా భారీ పైపులు వేసిన ప్రైవేట్ వెంచర్ నిర్వాహకులు

మేడ్చల్ మండలంలో హైడ్రా ఉందా ? లేదా ? అన్న సందేహం కలుగు తుంది. చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హైడ్రా కమీషనర్ గా నియమకమైన ఏవి రంగనాథ్ హెచ్చరికలను మేడ్చల్ మండలంలోని కబ్జాదారులు బేఖాతర్ చేస్తున్నారన్నా ఆరోపణలు వినిపిస్తున్నాయి. చెరువులు,కుంటలు, వాగులు కనిపిస్తే చాలు అక్రమార్కులకు కబ్జాలకు పాల్పడుతున్నారు. మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి3) :

### కమనీయం.....

# శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం...

- కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03) ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో వెలిసిన అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామివారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తుల మధ్య స్వామి వారి కళ్యాణాన్ని వేదమంత్రోచ్ఛ రణాల మధ్య అర్చకులు ఘనంగా నిర్వహించారు. కల్యాణోత్సవంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు స్వామివారి ఉత్సవ విగ్రహానికి గ్రామంలో పల్లకి సేవ నిర్వహించారు. కళ్యాణానికి మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం దంపతులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలను సమర్పించారు. మిగతా 2లో

# శంషాబాద్‌లో హైడ్రా హల్‌చల్

## అక్రమ కట్టడాల కూల్చివేత

- తూతూ మంత్రంగా చర్యలు చేపడుతున్నారని స్థానిక ప్రజల ఆరోపణ
- హైడ్రా పని తీరుపై ప్రజలు తీవ్రంగా సహనం వ్యక్తం చేస్తున్నారు
- చెరువులు కాలువల కబ్జాచేసి భవంతులు నిర్మించిన వారిపై చర్యలేవి





2లో

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో యంత్ర ప్రదర్శన మేళా



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )రాజేంద్రనగర్ లోని ఫాం ఇంప్లిమెంట్స్ స్కీం లో భాగంగా వ్యవసాయ యంత్ర పరికరాల ప్రదర్శనను సోమవారం ఏర్పాటు చేశారు. భారతదేశంలో వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు, వ్యవసాయ యాంత్రీకీకరణను ప్రస్తుత 3.5 %ఎౌ% నుండి 2030 నాటికి 6 %ఎౌ% వరకు పెంచాల్సిన అవసరం ఉందని అలాగే 2047 నాటికి యాంత్రికీకరణ స్థాయిని ప్రస్తుతం ఉన్న 45% ను 75% వరకు పెంచాల్సిన అవసరం ఉందని వ్యవసాయ యంత్ర పరికరాల విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజయ్య వివరించారు. వ్యవసాయ యాత్రకీకరణ సమర్థవంతమైన వ్యవసాయ ఉత్పత్తి కోసం కీలకమైనదన్నారు. ఇది రైతులకు పంట సంరక్షణ, విత్తన పరికరాల వినియోగం, శరీర శ్రమను తగ్గించడం మరియు వ్యవసాయ ఖర్చులను నియంత్రించడంలో సహాయపడుతుందన్నారు. యాంత్రికీకరణ వలన పంట ఉత్పత్తి 10 – 20% వరకు పెంచవచ్చు మరియు సమయాన్ని 22 – 30% వరకు ఆదా చేయవచ్చన్నారు. ఆధునిక సాంకేతికతలు డ్రోన్ టెక్నాలజీ, సెన్సార్ ఆధారిత వ్యవసాయ పరికరాలు, ఆటోమేటెడ్ ట్రాక్టర్లు, డిజిటల్ వ్యవసాయం వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకువస్తున్నాయని తెలిపారు.

రైస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ దామోదర్ రాజు మాట్లాడుతూ నూతన వ్యవసాయ యంత్ర పరికరాలు, వ్యవసాయ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి, సమయం మరియు శ్రమను ఆదా చేయడానికి కీలకపాత్ర పూజిస్తాయి. ఇవి వ్యవసాయ వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చి, రైతుల ఉత్పాదకతను గణనీయంగా పెంచుతాయి అని తెలిపారు. మొక్కజొన్న పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుజాత మాట్లాడుతూ మొక్కజొన్న మరియు ఆముదము పంటల్లో ఉపయోగించే యంత్రపరికరాల ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఏరువాక తాండూరు కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (%ఖీూం%) అవసరమైన యంత్రాలను అద్దెకు ఇచ్చే కస్టమ్ హైరింగ్ సెంటర్లలో స్థాపించవచ్చని అభిప్రాయపడ్డారు. న్యూమాటిక్ ప్లాంటర్ మరియు రిమోట్ అపరేటెడ్ మల్టీ పర్పస్ అగ్రికల్చర్ యంత్రాలను క్షేత్రస్థాయిలో ప్రదర్శించడం జరిగింది.

## మోకిలలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవ వేడుకలు



శంకర్పల్లి మేజర్ న్యూస్ (జనవరి 3) మోకిలలోని శ్రీ లక్ష్మీనరసింహ దేవాలయంలో సోమవారం రోజున పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వసంత పంచమి సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవ వేడుకలు పేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య తరంగాలు నిర్వహించారు. మోకిలా గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణోత్సవ వేడుకలను వీక్షించారు. స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాల స్వీకరించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం మోకిలా లక్ష్మీ నరసింహ స్వామి త్రిశతి అనే పుస్తకాన్ని ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మొకిల మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, డాక్టర్ మలుగు అంజయ్య, మల్లారెడ్డి, మనోహర్ రెడ్డి, నరసింహులు, లక్ష్మయ్య మరియు భక్తులు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి ఆలయ ముఖద్వారం ప్రారంభించిన ఎమ్మెల్యే



కడ్తాల్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 03):కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామసమీపంలోని వేణుగోపాలస్వామి ఆలయ ముఖ ద్వారాన్ని సోమవారం రాష్ట్ర పొల్యూషన్బోర్డు సభ్యులు, టిపిసిసి అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్, ఆమనగల్లు మార్కెట్కమిటి చైర్మన్ యాట గీతనర్సింహ్మముదిరాజ్, మక్తమాధారం మాజీ సర్పంచ్ ముదివెంటి సులోచనసాయిలు, స్థానికులు యాట పార్వతమ్మ, జంగయ్య, ఆలయ ధర్మకర్త వింజమూరి రామానుజాచార్యులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్గౌడ్, డిసిసి అధికారప్రతినిధి శ్రీనివాస్రెడ్డి,కాంగ్రెస్ నాయకులు బీక్యా నాయక్, బీచ్యా నాయక్, అర్కోటం బాల్రాజ్, మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి, నాయకులు చేగూరి వెంకటేష్, శేషుగారి నారాయణ, గ్రామస్థులు రామకృష్ణ, శ్రీనివాస్, నర్సింహాగౌడ్, చెన్నయ్య, చంద్రయ్య, సురేష్, లింగం, గణేష్, యాదగిరి, ఆనంద్, జనార్దన్ గౌడ్, పర్వతాలు, శివ, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ప్రభుత్వంపై ఉద్యమించాలి

### మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు చిలకమర్రి నరసింహ



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03) : ఉత్తరప్రదేశ్లోని అయోధ్య ప్రాంతంలో జనవరి 30 న 22 సంవత్సరాల దళిత అమ్మాయిపై అగ్రవర్ణాలకు చెందిన కొంతమంది దుర్మా ర్గులు అత్యాచారం చేసి కాళ్లు చేతులు విరిచి కనుగుడ్లు పీకి చంపి కాల్వలో పడేయడం అత్యంత దారుణం దీనిని సభ్య సమాజమంతా ముకుమ్మడిగా ఖండించాల్సిన అవసరం ఉందని మాజీ ఎస్సీ ఎస్టీ కమీషన్ఉ సభ్యులు చిలకమ్రరి నరసింహ అన్నారు. త్తర ప్రదేశ్ రాష్ట్రంలోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉంది ఉత్త పేస్ లో ఇప్పటికే వందలాదిమంది దళిత మహిళలను అత్యాచారాలు చేసి వారి ఇండ్లను ధ్వంసం చేసి మతోన్మాదులు వీరంగం సృష్టిస్తుంటే ఉత్తర్ ప్రదేశ్ లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం మత పిచ్చితో కుల పిచ్చితో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం దారుణం యోగి ఆదిత్యానాథ్కు కులం పిచ్చి మతం పిచ్చి తప్ప ప్రభుత్వ పాలనపై సరైన అజమాష్ లేకపోవడంతో అక్కడున్నటువంటి అధికార యంత్రాంగం అంతా అలసత్వంగా వివరించడంతో సంఘవిద్రోహ శక్తులు రోజురోజుకు మితిమీరి పోతు దళితులపై దారుణాలకు పాల్పడుతున్నారు దీనిని ఫైజాబాద్ ఎంపీ సైతం ఖండించి ఈ విషయాలన్నిటిపై ప్రధానమంత్రి తో మాట్లాడడానికి అపాయింట్మెంట్ కోరిన ఇవ్వలేనటువంటి దుస్థితి ఉందని ఫైజాబాద్ ఎంపీ కన్నీటి పర్యంతమయ్యారు. మా దళిత బిడ్డలను కాపాడుకోలేని దుస్థితిలో ఉన్న ఈ పదవి నాకు ఎందుకని ఇది నాకు వద్దని వాపోయారు కాబట్టి ఇకనైనా ఉత్తరేణి ప్రభుత్వము కానివ్వండి కేంద్ర ప్రభుత్వ పెద్దలు కానివ్వండి స్పందించి ఉత్తర్ ప్రదేశ్ లో జరుగుతున్నటువంటి దారుణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అటువంటి అవసరం ఉందని డిమాండ్ చేస్తున్నారు.

## నేటి చక్కని చదువు రేపటి చిన్నారుల భవిష్యత్తు

మొదటిపేజీ తరువాయి...

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఉపాధ్యాయులు చిన్నారులకు చక్కని చదువు నేర్పి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకునేలా కృషి చేయాలని అన్నారు. చిన్నారులకు చదువుల తల్లి సరస్వతి దీవెనలు మెండుగా ఉండాలని కోరుకున్నారు. చిన్నారులు తమ జీవితంలో ఉన్నత చదువులు చదివి మంచి స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువు పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కర్రీస్పాండెంట్ వి శిరీష, ప్రిన్సిపల్ వి స్వప్న, అకాడమిక్ డీన్ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు, జల్ పల్లి మాజీ సర్పంచ్ సూర్ రెడ్డి కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్, యంజాల జనార్ధన్, నవపేట్ ఆంజనేయులు, గుండు నర్సింగ్, భూషణం, మారుతి, సైద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం.....
## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం...







మొదటిపేజీ తరువాయి...

అనంతరం పుణ్య దంపతులు సింగిని శ్రీనివాస్ మాధవి, ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం, కోట్ల జగన్మోహన్ సంధ్య, పాలమూరు నెహ్రూ బాబు వాసవి, కేశ రాములు స్వరూప దంపతులు సమక్షంలో అర్చకులు గూడ కృష్ణమాచార్య, రాధాకృష్ణ, అనిల్ జోషి, నిహాల్ జోషి లు కళ్యాణాన్ని నిర్వహించారు. కల్యాణోత్సవంలో గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయంలో పూజలు నిర్వహించారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత సాధ్యమని ప్రతి ఒక్కరు దైవ నామస్మరణను అలవర్చుకొని ప్రశాంత జీవితం గడపాలని కోరారు. గ్రామాలలో దైవ కార్యక్రమాల నిర్వాహన కు దాతలు భక్తులు ముందుకు రావడం అభినందనీయమని ఆయన కొనియాడారు. కల్యాణోత్సవంలో పాల్గొన్న ముఖ్య అతిథులకు స్వామివారి చిత్రపటాలను అందించి నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమాలలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, శిరీష్, వెంకటయ్య, అర్జున్ రావు, దేవయ్య, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్లో హైడ్రా హల్చల్

### అక్రమ కట్టడాల కూల్చివేత



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03) : శంషాబాద్లో హైడ్రా హల్చల్ చేసింది శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సంపత్ నగర్, ఊట్పల్లిలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను కూల్చివేశారు హైడ్రా అధికారులు. సంపత్ నగర్ లో ప్రభుత్వ భూమి ఆక్రమించి కబ్జా చేసిన కట్టడాలను, ఊట్పల్లి లో రోడ్డు ఆక్రమించి అడ్డంగా గేటు ఏర్పాటు చేయడంతో రెండిటిని హైడ్రాధికారులు కూల్చివేశారు. ఉదయం నుంచి కొనసాగిన ఈ కూల్చివేతలు ప్రభుత్వ భూములు నాళాలు, చెరువులు, పార్కు స్థలాలు, ఆక్రమిస్తే చర్యలు చేపడతామని హైడ్రాధికారులు హెచ్చరికలు జారీ చేశారు. హైడ్రా తూతు మంత్రంగా చర్యలు తీసుకుంటుందని స్థానిక ప్రజల ఆరోపిస్తున్నారు. చెరువులు కాలువలు కబ్జాచేసి పెద్దపెద్ద బవంతులు నిర్మించుకొని స్టార్ హొటల్ నడిపిస్తున్న వారిపై హైడ్రా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. హాయ్ రా తక్షణమే బడా బాబులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

సూర్య
www.suryaa.com



# పందులకుంట ఎక్కడ...?



పందుల కుంటలో వర్షపు నీరు ఆగకుండా భారీ పైపులు వేసిన ప్రైవేట్ వెంచర్ నిర్వాహకులు

హైడ్రా స్థాపన రాజకీయ కక్ష సాధన కోసమా.. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసమా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. హైడ్రా సంస్థను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం హైడ్రాను స్థాపించి దానికి ఒక ఐపీఎస్ అధికారిని నియమించిన విషయం విధితమే. హైడ్రాను స్థాపించడమే కాకుండా ఈ శాఖకు సుమారు రూ.200 కోట్ల రూపాయలను కేటాయించింది. హైడ్రా సంస్థకు ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు కబ్జాకు గురి కాకుండా చూసుకోవాల్సిన బాధ్యతను అప్పగించిం ది. అక్రమార్కుల భారీ నుండి చెరువులను, కుంటలను కాపాడాల్సిన రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారన్నా విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూములు వక్ఫ్ బోర్డ్ భూములు చెరువులు కుంటలు అన్యక్రాంతం కాకుండా గతంలో రాష్ట్ర ప్రభుత్వం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాను ఒక పైలెట్



కబ్జాకు గురైన పందుల కుంట

### పందులకుంటలో జరిగిన కబ్జాలపై చర్యలు తీసుకోవాలి : గొంగళ్ల ప్రభాకర్ రెడ్డి



పూడూరు గ్రామంలో ఉన్న సర్వేనెంబర్ 384, 385లో ఏర్పాటు చేస్తున్న వెంచర్లో ఉన్న పందులకుంట ప్రక్కనే ఉన్న వ్యవసాయ భూములను రియల్ వ్యాపారులు కొనుగోలు చేసి వెంచర్‌గా మార్చి పంట కాలువలు, వాగులను సైతం కబ్జాలకు పాల్పడి ప్లాట్లుగా మార్చారు. రెవిన్యూ రికార్డులు, ఇరిగేషన్ రికార్డులలో ఆయా వాగులు ఉన్నాయని ఆధారాలు ఉన్నప్పటికి ఇరిగేషన్ అధికారుల అవినీతి దాహానికి విలువైన ప్రభుత్వ వాగులు, కాలువలు కబ్జాలకు గురయ్యాయి. తమ శాఖ పరిధిలో ఉండే విలువైన ఇరిగేషన్ కాలువలు, వాగులు కబ్జాలు జరిగాయని సమాచారం ఉన్నప్పటికి చర్యలు తీసుకోవడంలో ఇరిగేషన్ శాఖ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు.

ప్రాజెక్టు కింద సర్వే చేసి ప్రభుత్వ స్థలాలను సంరక్షించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ మేడ్చల్ మండలంలో ఆ ఆదేశాలు ఎక్కడ పాటించడం లేదన్నా విమర్శలు గుప్పుమట్టున్నాయి.

# శాఖల వారీగా ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను సమర్పించాలి...

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి
- ప్రజావాణికి 106 ఫిర్యాదులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 03)ః శాఖల వారీగా ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో భాగంగా జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... కారుణ్య నియామకాల్లో భాగంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న టైపిస్టు, జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ పోస్టుల భర్తీకి సంబంధించి వివరాలను రోస్టర్ పాయింట్ వారీగా ఖాళీల వివరాలను వెంటనే సమర్పించాలని తెలిపారు.ప్రజావాణిలో 106 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో కారుణ్య నియామకాలు, ఆపద్బంధువు, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్, రైతు భరోసా, రుణ మాఫీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ లకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా కృషి చేయాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, వికారాబాద్ ఆర్డిఓ వాసు చంద్ర,తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్,తదితరులు.

# ప్రజా వినతులపై అధికారులు దృష్టి సారించాలి

- అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి



వినతులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03)ః ప్రజా సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులంతా కృషి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్, డిఆర్వో హరి ప్రియ తో కలిసి ప్రజల నుంచి 61 ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించి, పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- మేడ్చల్ ఏఎంసి చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్



సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఏఎంసీ చైర్మన్ నర్సిములు యాదవ్

శామీర్ పేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03)ః

గ్రామాల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ పేర్కొన్నారు. మూడు చింతలపల్లి మండలం ఉద్దమర్రి గ్రామంలో సీఎం స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా రూ.10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, స్మశాన వాటిక నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారంతో అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు దోసకాయల వెంకటేష్, బాల్ నరసింహ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, నాయకులు నేమూరి విష్ణు గౌడ్, కటికల వైద్యనాథ్, గుర్రం బస్వా రెడ్డి, జెర్రిపోతుల నరసింహులు, తూము వేణుగోపాల్, రామిడి శశిధర్ రెడ్డి, ఉద్దెమర్రి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ 18వ వార్షిక వేడుకల్లో

# పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

మొదటిపేజీ తరువాయి...

వెంకటపూర్ తాండాకు చేరుకొని ఆలయ ఫౌండర్ ట్రస్ట్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్పీకర్‌ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... జగదాంబ భవాని మాత, జగద్గురు సేవాలాల్ మహారాజ్ 18వ వార్షిక మహోత్సవం ఇంత ఘనంగా జరుపుకోవడం శుభపరినామమని అన్నారు. ముమ్ముందు ఈ వేడుకలను తాండా వాసులు అందరూ ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు దైవ భక్తిని అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, నాయకులు మోముల రాజ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తాండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## దుద్యాల మండల రైతులకు

# నష్టపరిహారంతో పాటు ఇంటి స్థలం

మొదటిపేజీ తరువాయి...

ఫారమ్-సి నోటిఫికేషన్ జారీచేసిన 60 రోజులకు సమ్మతి అవార్డు కోసం జారీ చేయబడిందన్నారు. పేర్కొన్న వ్యవధిలో భూసేకరణలో ఏవైనా అభ్యంతరాలు తదితర అంశాలపై జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశంలో కూలంకుశంగా చర్చించడం జరిగిందని, 218 మంది రైతులకు సంబంధించి హకీం పేట గ్రామంలో మొత్తం 351 ఎకరాల భూమి ఉందని దీనిపై రైతులతో చర్చ నిర్వహించి రైతుల సమ్మతాన్ని పొందినట్లు తెలిపారు. సమ్మతి అవార్డు పొందిన రైతులకు ఒకే దఫాలో చెక్కుల ద్వారా నష్ట పరిహారాన్ని చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతులు ఎలాంటి అపోహలకు తావునివ్వకూడదని ఆయన అన్నారు.ఎకరానికి 20 లక్షలు, 150 గజాల ఇంటి స్థలములో ఇందిరమ్మ ఇల్లు, అర్హతల మేరకు ఇంటికి ఒక ఉద్యోగం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్ , తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ట్రైనీ ఉమా హారతి , టిజిఐఐసి జోనల్ మేనేజర్ ఓ.వి.టీ. శారద, అసిస్టెంట్ జోనల్ మేనేజర్ అజీమ సుల్తానా, దుద్యాల తహసిల్దార్ కిషన్, హకీంపేట రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేజీబీవీలో వసంత పంచమి వేడుకలు...



వసంత పంచమి వేడుకలు మాట్లాడుతున్న కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03)ః

కుల్కచర్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ప్రత్యేక అధికారి దేవికిషన్ ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు వైవాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి దేవి చిత్రపటానికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి దేవి కిషన్ మాట్లాడుతూ... విద్యార్థులు సరస్వతి దేవి కరుణతో చక్కగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓంకారేశ్వర దేవాలయ ఆహ్వాన కరపత్రిక ఆవిష్కరణ



ప్రారంభోత్సవ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03)ః కుల్కచర్ల మండల కేంద్రంలో నిర్మించిన ఓంకారేశ్వర దేవాలయ ప్రారంభోత్సవ ఉత్సవ వేడుకలను పురస్కరించుకుని సోమవారం బండవెల్కిచర్ల పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ నెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఆలయ ప్రారంభోత్సవ వేడుకలను నిర్వహిస్తారని పేర్కొన్నారు. జిల్లా పరిధిలోని ఆయా మండలాల ప్రజానీకం పెద్దఎత్తున తరలిరావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సతీష్, ప్రకాష్, చంద్రకాంత్, చంద్రయ్య పాంబండ ఆలయ అర్చకులు పాండుశర్మ తదితరులు పాల్గొన్నారు.

# అడవిలో వెలిసిన తల్లి గరిగుట్ట పెద్దమ్మ

- ఈనెల 8నుండి జాతర మహోత్సవాలు ప్రారంభం
- పెద్ద ఎత్తున తరలి రానున్న భక్తులు
- మూడు రోజులు కొనసాగనున్న జాతర
- జాతరకు పూర్తి ఏర్పాట్లు చేస్తున్న ఆలయ నిర్వాహకులు, మున్సిపల్ అధికారులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03): అతి ప్రాచీనమైన మాదన్న గూడ గరిగుట్ట పెద్దమ్మతల్లి చరిత్ర ఎంతో గొప్పది. నగర శివారు ప్రాంతమైన, జల్ పల్లి గ్రామం నుండి 3కిలోమీటర్ల దూరంలో దట్టమైన అటవీ ప్రాంతంగా ఉన్న మాదన్న గూడలో గరిగుట్ట పెద్దమ్మ తల్లి కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా భక్తులచే పూజలు అందుకుంటుంది. బాలాపూర్ మండలం, జల్ పల్లి మున్సిపాలిటీ, మాదన్నగూడ గరిగుట్టలో అతి పురాతన కాలంలో అక్కన్న మాదన్నలచే పూజలు అందుకున్న గరిగుట్ట పెద్దమ్మ తల్లి జాతర ఈనెల 8శనివారము ప్రారంభమై 10 సోమవారం వరకు, మూడు రోజులు అమ్మవారి కళ్యాణ మహోత్సవం, జాతర కొనసాగుతుందని కరణ్ కోట్ విఠల్ బాబా తెలియజేశారు. అమ్మవారికి ప్రతి అమావాస్య, పౌర్ణమి రోజులలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని అన్నారు. అలాగే అమ్మవారి జాతరను ప్రతి సంవత్సరము, గ్రామ పెద్దలు, అర్బన్ ఫారెస్ట్ అధికారుల సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహిస్తామన్నారు. అమ్మవారి ఆలయాన్ని రంగులతో తీర్చిదిద్ది, దారి గుండా చెట్లకు జాజును రుద్ది అందంగా అలంకరించారు. ఈ జాతర మహోత్సవానికి నగర శివారు ప్రాంతాల నుండే కాకుండా, గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారని తెలిపారు. గరిగుట్ట పెద్దమ్మ తల్లి జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ అన్నారు. ఆలయా నిర్వహానికి మున్సిపల్ తరఫున మూడు లక్షలు మంజూరు చేశామన్నారు. ఆలయ పరిసర ప్రాంతాలలో మంచినీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని, జాతర సమయంలో భక్తులకు ఎలాంటి సమస్యలు రాకుండా సిబ్బందిని అందుబాటులో ఉంచుతామని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.పెద్దమ్మతల్లి జాతర సందర్భంగా ఆలయ నిర్వహకులు కరన్ కోట్ విఠల్ బాబా ఆధ్వర్యంలో మొదటిరోజు 8శనివారం ఉదయం 4:30 గంటలకు అభిషేకము నిర్వహించి, సాయంత్రం 5:00గంటలకు పుట్ట బంగారము కమ్ముట, గంగా పూజ కార్యక్రమం, రాత్రి 9 గంటల నుండి ఒగ్గు






వారిచే రెండు రాత్రులు పెద్దమ్మ తల్లి ఒగ్గుకథ చరిత్ర . 9న ఆదివారం ఉదయం 6:30 గంటలకు అమ్మవారి పుట్ట బంగారం తెచ్చుట, మధ్యాహ్నము 1:30గంటలకు అమ్మవారి తొట్టెల ఊరేగింపు, పోతరాజుల విన్యాసాలతో బోనాల ఊరేగింపు జరుగును. సాయంత్రం 4: గంటలకు వడిబియ్యాలు పోయుట, పటాలు వేయుట కార్యక్రమాలు నిర్వహించబడును. 10న సోమవారం ఉదయం 11:00గంటలకు అమ్మవారి సదరు పటము, అమ్మవారి అగ్నిగుండములు తొక్కించుట. 1:20 నిమిషాలకు అమ్మవారి కళ్యాణం జరుగును. సాయంత్రం 4:00గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును. జాతర ముగిసిన వారానికి ఈనెల 16న ఆదివారం రోజున అమ్మవారికి మహా నైవేద్యము, పూజా కార్యక్రమం ఉంటుందన్నారు.పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ నిర్వాహకులు కరణ్ కోట్ విఠల్ బాబా తెలిపారు.

# మహేశ్వరం, కందుకూర్ మండలాల్లో పంచాయతీ ఎన్నికలు

- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెఎల్ఆర్
- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని కిచ్చెన్న పిలుపు
- టెక్నికల్ ప్రాబ్లమ్స్ తో రుణమాఫీ కానివారికీ చేస్తాం

కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03):కందుకూరు, మహేశ్వరం మండలాల్లో పంచాయతీ ఎన్నికలే జరుగుతాయని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి క్లారిటీ ఇచ్చారు.సోమవారం తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో మాట్లాడుతూ...ఎన్నికలు నిర్వహించాలని ఈనెల 15లోగా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వస్తే... సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీలుగా పోటీ చేసేందుకు హస్తం పార్టీ నేతలు సిద్ధం కావాలని కేఎల్ఆర్ పిలుపునిచ్చారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు అవుతున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, రుణమాఫీ, రూ.500 గ్యాస్ సిలెండర్లు, ఆరోగ్యశ్రీ సహా ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, రేషన్ కార్డుల అమలుపై విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు.కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపు, పదవులు ఇస్తామని... కొత్తవారిని గౌరవిస్తామన్నారు కిచ్చెన్న పేర్కొన్నారు.పాత పద్ధతిలో ఎన్నికలు జరిగితే... పోటీ చేసే నాయకులు రిజర్వేషన్ల ప్రకారం సిద్ధం కావాలని లక్ష్మారెడ్డి అన్నారు.ప్రస్తుతానికి నియోజకవర్గ మహేశ్వరం, కందుకూర్ మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికలే జరుగుతాయని... దీనిపై ముఖ్యమంత్రితో



మాట్లాడినట్లు కేఎల్ఆర్ తెలిపారు. కొంతమంది పార్టీ నాయకులు మున్సిపాలిటీలుగా మార్చాలని వినతులు ఇచ్చారని... అయితే ప్రస్తుతం ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున్న గ్రామ పంచాయతీ ఎన్నికలే జరుగుతాయని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్ నందిగామ నంసింహా, మైనార్టీ చైర్మన్ యూసుఫ్ ఖాద్రీ, శివగంగా టెంపుల్ చైర్మన్ ఆలే కుమార్ ముదిరాజ్, జ్ఞానేశ్వర్ యాదవ్, కంబాలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటేశ్ గౌడ్, రవికుమార్, భాస్కర్, ఫజిల్ ఖాద్రీ సహా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడలతో యువతకు ఉజ్వల భవిష్యత్తు : కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03) క్రీడలతోనే విద్యార్థులు, యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. సోమవారం ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మాజీ సర్పంచ్ ఎగిరి శెట్టి గోదాదేవి సత్యం దంపతులు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నమెంట్ ను సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎందరో ప్రతిభగల క్రీడాకారులు ఉన్న ఆర్థిక స్తోమత లేక క్రీడలలో వెనుకబడిపోతున్నారని చెప్పారు. వారు గ్రామాలలో నిర్వహించే టోర్నమెంట్ లను సద్వినియోగం చేసుకొని తమలోని క్రీడా ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని సూచించారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సీఎం కప్ క్రీడలను నిర్వహించిందని, ప్రతిభ గల క్రీడాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా క్రీడలపై మక్కువ పెంచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో నాయకులు బాలాజీ సింగ్ శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవిసత్యం, మాజీ ఉపసర్పంచ్ వెంకటయ్య, సింగం శ్రీనయ్య, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# లార్డ్స్ విద్యార్థుల చిన్నారులకు అక్షరాభ్యాసం

★లార్డ్స్ పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా వేద పండితులచే అక్షరాభ్యాసం





బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 03): వసంత పంచమిని పురస్కరించుకొని లార్డ్స్ ఉన్నత పాఠశాలలో సోమవారం నాడు పాఠశాల వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి వేద పండితులచే చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ కార్పొరేషన్లో శివ నారాయణపురం, రాఘవేందర్ కాలనీలోనున్న లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్ లో మాఘశుద్ధ పంచమి సరస్వతి దేవి జన్మించిన రోజును పురస్కరించుకొని వేద పండితులు మంత్ర ఉపదేశంతో సరస్వతి దేవిని పూజించి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి ఆశీర్వదించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల వైస్ చైర్మన్ బేర్లు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... సర్వవిద్యలకు ఆధారం వాగ్దేవే అని అమ్మవారి దగ్గర అక్షరాభ్యాసం చేయిస్తే పిల్లలు జ్ఞాన రాశులు అవుతారని సరస్వతి ఆరాధన వల్ల వాక్సి ద్ధి కలుగుతుందని అమ్మకరణతో సద్బుద్ధిని పొందుతారన్నారు. మేధా ఆలోచన ప్రతిభ దారుణ ప్రజ్ఞ స్పూరణ శక్తుల స్వరూపం సరస్వతి దేవి జన్మ నక్షత్రమని రోజున పూజించిన వారికి ఆ తల్లి కరుణాకటాక్షాలు పుష్కలంగా లభిస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా యావత్తు భారతదేశంలో విశేషంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సిద్దాల బీరప్ప, డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్, సతీష్ ప్రిన్సిపల్ రామిడి సంతోష, బానురు శ్రీనివాస్ రెడ్డి, ఇన్చార్జి రేఖా సాగర్, ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్‌కు బాటలు వేసిన బడ్జెట్

## మున్సిపల్ బీజేపీ అధ్యక్షురాలు హేమలతరాజుగౌడ్



మహేశ్వరం,మేజర్న్యూస్(ఫిబ్రవరి 3): వికసిత్ భారత్‌కు కేంద్ర బడ్జెట్ బాటలు వేసిందని తుక్కుగూడ మున్సిపల్ బీజేపీ అధ్యక్షురాలు బరిగెల హేమలతరాజుగౌడ్ అన్నారు.సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా హేమలత రాజుగౌడ్ మాట్లాడుతూ.. పేదలు,మధ్య తరగతి యువత,రైతులతో పాటు అన్ని వర్గాలకు సమన్యాయం చేసేవిధంగా 8వ సారి కేంద్ర బడ్జెట్‌ను నిర్మల సితారామన్ ప్రవేశ పెట్టారని అన్నారు.మధ్యతరగతి వారికి, ఉద్యోగులకు ఆస్తి పన్ను 12 లక్షలకు పెంచడం చాలా సంతోషకరమన్నారు.స్వయం ఉపాధి పొందే యువతకు అవకాశన్ని పెంచుతూ ఎంఎస్ఎంఈ, చిన్న పరిశ్రమలకు రుణ పరిమితిని పెంచివారికి చే యూత ను అందిస్తున్నారు.కొత్తగా 75వేల మెడికల్ సీట్లు,కిసాన్ క్రెడిట్ కార్డులు ,వృద్దులకు వచ్చే బ్యాంకు వడ్డీ పై పన్ను మినహాయింపు ,వ్యవసాయానికి విద్యకు,ఆరోగ్యనికి అత్యధిక విధులు కేటాయించడం జరిగిందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ,ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కృతజ్ఞతలు తెలిపారు.

# వసంత పంచమి సందర్భంగా కిక్కిరిసిపోయిన దేవాలయాలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 03) : వసంత పంచమిని పురస్కరించుకొని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ 16 వ వార్డులో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్ రెడ్డి మనవరాలికి పీరంచెరువులోని వాసవి మాత దేవాలయంలో టింకురెడ్డి దంపతులు అక్షరాభ్యాసం చేయించారు.

# స్వామి వివేకానంద పాఠశాలల్లో ఘనంగా అక్షరాభ్యాసం


పెద్దేముల్‌లో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న తల్లి తండ్రులు.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 03): పెద్దేముల్ మండల కేంద్రంలోని స్వామి వివేకానంద పాఠశాలల్లో సోమవారం వసంత పంచమి సందర్భంగా ప్రధాన అర్చకులచే సామూహిక అక్షరాబ్యాసం అంగరంగ వైభవంగా జరిగింది. విద్యార్థుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. విద్యార్థుల తల్లి తండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని కొత్త పలుక, బలపం, పసుపు, కుంకుమ, తమలపాకు,టెంకాయ, పూల్లు, పండ్లు వెంట తీసుకోని తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిఫాల్ జయంతి,కరస్పాండెంట్ కరుణాకర్‌రెడ్డితో పాటు సిబ్బంది పాల్గొన్నారు. ప్రిన్సిఫాల్ జయంతి మాట్లాడుతూ.... చిన్నారులకు వసంత పంచమి (మాఘు శుద్ధ పంచమి) నాడు సాముహిక అక్షరాభ్యాసం చేయిస్తే చిన్నారుల్లో గ్రహణ శక్తి, ధారణ శక్తి, మెదాశక్తి పెపోంది చక్కటి విద్యావం తులు తయారవుతారని తెలియజేశారు. పాఠశాలల్లో చదువుతో పాటు వివిధ రకాలైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు ప్రోత్సహం అందిస్తామన్నారు.

# 7న చలో హైదరాబాద్ విజయవంతం చేయండి


గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03): మండలం కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో లక్ష డబ్బులు వెయ్యి గొంతుల కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శ్యామ్ సుందర్ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ బాబు మాట్లాడుతూ వర్గీకరణ లేకపోవడంతో మాదిగలకు రావలసిన విద్య ఉద్యోగ రాజకీయ సంక్షేమ అవకాశాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై కాలయాపన చేయకుండా త్వరగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల ఫిబ్రవరి 7 తారీఖున హైదరాబాద్ కేంద్రంలో మాదిగల అస్తిత్వమైన డబ్బులతో లక్ష డబ్బుల వెయ్యి గొంతుల సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారు పిలుపునిచ్చారని వారు తెలిపారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అంబేద్కర్ చౌరస్తాలో వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మాదిగ సోదరులు బీసీ సోదరులు మైనార్టీ సోదరులు అందరూ మద్దతు తెలుపుతూ సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏ బిసిడి వర్గీకరణ జరిగితే మనకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు దక్కుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గ అంబేద్కర్ యువజన సంఘము అధ్యక్షులు రమేష్ బాబు దస్తప్ప శ్రీనివాస్ ఝుటఇఃబ నాయకులు అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు అంజి సూరారం సాయిలు భీములు బెల్లం వెంకట్ రాయప్ప అంబేద్కర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ గాయత్రీదేవి ఆలయ వార్షికోత్సవ వేడుకల ముగింపు

- సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు
- పిల్లలకు అక్షరభ్యాసం చేయించిన మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి


సరస్వతి దేవి అవతారంలో శ్రీ గాయత్రీదేవి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 03) : చదువుల తల్లి సరస్వతి దేవి కటాక్షాన్ని పొందుతూ విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపోందించుకొని దేశ భవతకు పునాది వేయాలని పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ శ్రీ గాయత్రి దేవి ఆలయంలో 19వ వార్షికోత్సవం వేడుకలు ముగింపు సందర్భంగా వసంత పంచమి రోజు అయిన సోమవారం అమ్మవారు సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శణమిచ్చిరు. ఈ మేరకు మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పాల్గొని పిల్లలకు అక్షరభాస్యం చేయించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ చదువల తల్లి సరస్వతి దేవి ఆశీస్సులు ప్రతి విద్యార్థిపై ఉండాలని, మున్సిపాలిటీ ప్రజలపై అమ్మవారి ఆశీసుస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. వార్షికోత్సం వేడుకలో కుంకుమార్చన దాత భిక్షపతి గుప్తా, లక్ష పూల దాత సిద్ధిరాములు గుప్తా, లక్ష ఫలార్చన దాత కె.ఎం.రెడ్డిలను కొండల్ రెడ్డి అభినందించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం కార్యక్రమాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టుబోర్డు సభ్యులు ఏలేటి తత్వానంద ఋషి, నరసింహారావు, ఘట్‌కేసర్ రైతు సహకారం సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి, నాయకులు నల్లవెల్లి మురళి ముదిరాజ్, శ్రీధర్ గౌడ్, సంతునాయక్, పాపం లక్ష్మణ్ యాదవ్, ఆలయ పూజారులు రామ్మూర్తి పంతులు, వేణు పంతులు, కార్తీక్ పంతులు, సాయి పంతులు, కౌశిక్ పంతులు, మహిళ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


అన్న ప్రసాదం కార్యక్రమంలో మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

# తెలంగాణ బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలి

- డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి

వికారాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03): కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, బీజేపీ తెలంగాణ పార్లమెంట్ సభ్యులు వెంటనే రాజీనామా చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీస్కొని రావాలని డీసీసీ అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ అంబేద్కర్ విగ్రహం ముందు బీజేపీ ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ పై కేంద్రానికి చిత్త శుద్ధి లేదని,రాష్ట్రానికి నిధులు తేవడంలో బిజెపి విఫలం అయిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా లైబ్రరీ చైర్మన్ రాజేష్ రెడ్డి,




కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి, పరిగి మార్కెట్ చైర్మన్ పర్సురామ్ రెడ్డి, కుల్కచర్ల ఒంఅ చైర్మన్ ఆంజనేయులు, నాయకులు అనంత్ రెడ్డి, మురళి, రమేష్,శ్రీనివాస్ ముదిరాజ్, మల్లేశం, అశోక్, ఆనందం, కృష్ణ రెడ్డి, మొయిన్, రాము, సురేందర్, రాంచంద్రరెడ్డి, శ్రీనివాస్, జంగయ్య, కాలీద్,ప్రవీణ్,యాదగిరి,సర్ఫరాజ్,నగేష్,సిద్దార్థ్ రెడ్డి, రహీం, విజయ్, నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించండి

- యాలాల్ పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి


విద్యార్థులకు బస్ సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్‌ను కలిసిన సురేందర్ రెడ్డి

యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03): మండలం పరిధిలోని జడ్పీహెచ్ఎస్ జుంటుపల్లి,అగ్గనూర్,పాఠశాలలు తాండూరు నియోజకవర్గం నుండి వివిధ పాఠశాల కళాశాలకు ప్రతి రోజు పరిసర ప్రాంతాలలో చదివే పాఠశాల విద్యార్థులకు బడి వేళలకు బస్సు సౌకర్యం లేనందున పాఠశాలకు కళాశాలకు ఆలస్యం అవుతుంది కావున,బస్సులు పాఠశాల, కళాశాల సమయంకు వెళ్ళేవిధంగా బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవతో తాండూరు డిపో మేనేజర్‌ను కలిసిన పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తాండూరు డిపోల నుంచి అదనంగా బస్సులు నడిపి విద్యార్థుల సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశాలతో సూచించారు. ఈ కార్యక్రమంలో యాలాల్ పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, ఉప్పరి వెంకట్ మాజీ ఎస్ఎంసి చైర్మన్ అగ్గనూర్ తదితరులు పాల్గొన్నారు.

# కోకట్ కాగ్న వాగులో మృతదేహం లభ్యం



యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03): గుర్తుతెలియని శవం లభ్యమైన సంఘటన యాలాల మండల కేంద్రంలో కోకట్ కాగ్న వాగులో లభ్యమైన సంఘటన సోమవారం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందివ్వడంతో ఎస్ఐ గిరి తెలిపిన వివరాల ప్రకారం సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. తాండూరు ముత్యాలగల్లి శ్రీనివాస్ గా గుర్తించారు. మృతదేహాన్ని తాండూర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచినట్లు ఎస్ఐ గిరి తెలిపారు.

# పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న సీఎంఆర్ఎఫ్ చెక్కులు

- చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి


చెక్కును అందజేస్తున్న దృశ్యం

చౌడాపూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03): చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్ గ్రామంలో జోగు కృష్ణయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడి హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయిన తర్వాత సీఎంఆర్ఎఫ్ పండ్ కు దరఖాస్తు చేసుకోగా ఇటీవల ఆ చెక్కు రావడంతో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం బాధితుడైన జోగు కృష్ణయ్యకు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణమా చారి, నర్సింలు, రాజేందర్ గౌడ్,పాండు, గణేష్, జోగు ఎల్లయ్య,జోగు నరసింహులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గతంలో చింతలేని పాలన-నేడు చిర్రెత్తించే పాలన

▶▶ చిన్న మొత్తం పొదుపు సంఘాలు రేపటి భవిష్యత్తుకు పునాదులు

▶▶ జై భీమ్ పొదుపు సంఘం భవనాన్ని ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి





జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03):గత కేసిఆర్ ప్రభుత్వ హయాంలో అన్ని పథకాలు అందించి ప్రజలకు చింత లేకుండా చేశారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 14 నెలల పాలనలో అమలుకాని పథకాలతో ప్రజలను చిర్రెత్తిస్తున్నారని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. కుల సంఘాల ద్వారా చిన్న మొత్తాలు పొదుపు చేసుకుంటే రేపటి భవిష్యత్తులో ప్రజలకు పునాదిల నిలుస్తుందని సూచించారు. జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీలో సోమవారం జై భీమ్ అంబేద్కర్ పొదుపు సంఘం నూతన భవనాన్ని ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ. శ్రీరామ కాలనీ అంటే ఒక మినీ ఇండియా అని అన్నారు. శ్రీరామ కాలనీలో అనేక కులాలు ఉండడం, వాటికి అనుగుణంగా పొదుపు సంఘాలు ఏర్పాటు చేసుకోవడం హర్షనీయమన్నారు. పొదుపు చేసుకునే ఆలోచన రావడం, సంఘాల ద్వారా పొదుపు చేసుకోవడం రేపటి భవిష్యత్తుకి పునాదిలా, ఆర్థికంగా కాలనీ ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు. గతంలో జై భీమ్ పొదుపు సంఘం ఏర్పాటు చేసుకోవడానికి సంఘ సభ్యులు చేసిన కృషి నేడు భవనం ప్రారంభించడం, అందులో ప్రస్తుతం 350 మంది సభ్యులు చేరి 45 లక్షల వరకు టర్నోవర్ చేసుకోవడం సంతోషకరమన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జల్ పల్లి, శ్రీరామ కాలనీలో అన్ని కులాలకు అనుగుణంగా పొదుపు సంఘాల భవనాలను నిర్మించేందుకు స్థలాలు కేటాయించి, నిధులు మంజూరు చేశామన్నారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సంఘాలకు మంజూరు చేసిన నిధులకు అడ్డుపడిందన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వంతో ఆర్థికంగా ప్రజలు మరల ఐదేళ్లు వెనకకు వెళ్లే పరిస్థితి నెలకొందన్నారు. అయినా అధైర్య పడోద్దని తిరిగి కేసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, కుల సంఘాల భవనాలు కచ్చితంగా నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గానికి గతంలో కేసిఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన కోట్ల రూపాయల నిధులను, రద్దు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. సంవత్సర కాలంలో సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ ఇతర దేశాలలో తిరగడమే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజలకు చింత లేకుండా కేసీఆర్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు చిర్రెత్తించే విధంగా ఉందని ఎద్దేవా చేశారు.అనాలోచనలతో సీఎం రేవంత్ రెడ్డి అమలు కాని పథకాలు ఏర్పాటు చేసి, ఏ ఒక్క పథకాలు అమలు కాకుండా, నగరానికి పెట్టుబడులు రాక ఆర్థిక వ్యవస్థ కుంటపడిందన్నారు. ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని, రానున్న రోజులలో తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం వచ్చి, గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ పొదుపు సంఘం అధ్యక్షుడు రావులగళ్ళ యాదగిరి, కార్యదర్శి బాలరాజ్, సంఘం పాలకవర్గ సభ్యులు యంజాల అర్జున్, చెన్నం రాజేష్, డి శ్రీనివాస్, జి సంధ్య, ఎస్ భద్రమ్మ, జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సూర్ రెడ్డి కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్ధన్, కర్నాటి పద్మ, నవపేట్ ఆంజనేయులు, నాగభూషణం, ఉస్కెమూరి నిరంజన్, గుండు నర్సింగ్, జై భీమ్ పొదుపు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విద్యాభ్యాస కార్యక్రమం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03 )ఆమనగల్లు పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ లో సోమవారం సరస్వతి మాత జయంతిని పురస్కరించుకొని వసంత పంచమి వేడుకల్లో భాగంగా విద్యాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు, శిశుమందిర్ అధ్యక్షులు పాపిశెట్టి రాము మాట్లాడుతూ అక్షరాస్యతతోనే చిన్నారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై యాదయ్యను నిర్వాహకులు సన్మానించారు. అక్షరాభ్యాస కార్యక్రమంలో నాయనా చారి, దొంతు సత్యనారాయణ, వల్లపు దాసు నారాయణ, దొంతు విశ్వనాథం, కవిత, అనూష, భగవతి, స్వాతి, శ్రీకాంత్, రవి, మల్లేష్, ప్రవీణ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వసంత పంచమి వేడుకల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 03) : వసంతి పంచమి వేడుకలను పురస్కరించుకొని నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఫోర్త్ అంగన్‌వాడీ స్కూల్లో వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ ఉషారాణి ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆ అమ్మవారి ఆశీస్సులతో చిన్నారులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రాని, అన్నపూర్ణ, ఆయాలు, చిన్న పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# దేశ ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అందెల శ్రీరాములు

★ పేదలు, మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులకు ఎంతో మేలు చేసే బడ్జెట్ ఇది...




బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 03):మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 1,2 సెక్టర్ల కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి లా ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ నాయకుల పిలుపు మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ 2025-26సం లో 12 లక్షల వార్షిక ఆదాయం ఉన్న మధ్యతరగతి ప్రజలకు, ఉద్యోగులకు పన్ను రద్దు చేసిన సందర్భంగా బడంగ్పేట్ మున్సిపల్ కార్యాలయం ఎదుట నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై బిజెపి నాయకులతో కలిసి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా పేదలు మధ్యతరగతి ప్రజలు ఉద్యోగులకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. 12 లక్షల ఆదాయం ఉన్నవారికి పన్ను రద్దుతో చాలావరకు మధ్యతరగతి మరియు ఉద్యోగస్తులకు ఉపశమనం లభించింది అన్నారు. బడ్జెట్ లో తెలంగాణ పేరును ప్రస్తావించకపోతే తెలంగాణకి ఏమీ ఇవ్వనట్లా అని కాంగ్రెస్ మేధావులను ప్రశ్నించారు. కేంద్రం అమలు చేసే అన్ని పథకాలలో తెలంగాణ కూడా భాగస్వామిగా ఉంటుందని గుర్తు చేశారు. అర్బన్ స్టేట్ గా ఉన్న తెలంగాణకు పదివేల కోట్లు రాబోతున్నాయని రాష్ట్రంలో 125 అర్బన్ లోకల్ బాడీస్ అమృత్ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని అన్నారు. సామాన్యులే వికసిత్ భారత్ మిషన్ ను ముందుకు తీసుకెళ్లేలా ఈ బడ్జెట్ తోడ్పడుతుందని కొనియాడారు. కాంగ్రెస్ ఇప్పటికైనా డైవర్షన్ పాలిటిక్స్ మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని లేదంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, సామ సంజీవరెడ్డి, నడికుడ యాదగిరి, గుర్రం మల్లారెడ్డి, తర్రే మల్లేష్ యాదవ్, నిమ్మల శ్రీకాంత్ గౌడ్, ఏనుగు రాంరెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, చిత్రం శ్రీనివాస్, కళ్లెం లక్ష్మారెడ్డి, రేసు నరసింహారెడ్డి, పాలుబాయ్ లక్ష్మణ్, రావుల మల్లేష్, రాజు గుప్తా, లాలా సందీప్, శ్రీనివాస్ గౌడ్, తీగల సురేందర్ రెడ్డి, మహేందర్, సామ విజయేందర్ రెడ్డి, సామ రవీందర్ రెడ్డి, తోట అరేందర్ రెడ్డి, సాయి సంతోష్, సైదులు, మల్లేష్ యాదవ్, రవికాంత్ గౌడ్, రామ్ గౌడ్, లక్ష్మీనారాయణ, మోతిలాల్ నాయక్, శ్రీను నాయక్, తల్లోజు రాఘవేందర్, మహిళా మోర్చా నాయకురాలు బాలమని, పద్మ, జ్యోతి బీజేవైఎం నాయకులు క్యారగారి అరవింద్, రాహుల్, ప్రవీణ్ గౌడ్, పవన్, సతీష్, భరత్ ముదిరాజ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పుల వేల గొంతుల గోడ పోస్టర్ ఆవిష్కరణ



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 03) : ఫిబ్రవరి ఏడవ తేదీన లక్ష లప్పుల వేల గొంతుల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని గండిపేట్ మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ పుట్లగారి డప్పుల గణేష్ మాదిగ అన్నారు. ఈ మేరకు గండిపేట్ మండల నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద లక్ష డప్పుల వేల గొంతుల గోడ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్బీ స్టేడియం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు మహా ప్రదర్శన ఉంటుందని, ప్రతి ఒక్కన చంకన డప్పు వేసుకొని తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు రజినీకాంత్ మాదిగ, పెద్దపల్లి శంకర్ మాదిగ, రవికుమార్ మాదిగ, అధికార ప్రతినిధి ఉపేందర్ మాదిగ, కిరణ్ మాదిగ, రంజిత్ మాదిగ, టిల్లు మాదిగ, యాదవ్‌రావు మాదిగ, రోహన్ మాదిగ, ఉపకులాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో తెలంగాణ స్టేట్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్....




మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 3): మణికొండ మున్సిపల్‌లోని బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆద్వర్యంలో అల్కాపూర్‌లో జయశంకర్ పార్కు, మహాత్మాగాంధీపార్కు గ్రౌండ్‌లలో తెలంగాణ స్టేట్ లెవెల్ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మణికింద మున్సిపల్ బ్యాడ్మింటన్‌తో పాటు, బిహెచ్ఇయల్, ఖమ్మం, కరీంనగర్, గట్టుప్పల్, గాయత్రినగర్‌తో పాటు తదితర క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధులుగా అత్తాపూర్ లో గల జర్మంటిన్ జనరల్ ఆసుపత్రి జనరల్ మేనేజర్ సంతష్, మణికొండ మున్సిపల్ డివిజన్ ఇంజనీర్ శివ సాయిలు పాల్గొని ప్రారంభించారు. అనంతరం మొదటి స్థానం ఎ ఎస్ రావు నగర్‌కు చెందిన మారుతిబాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు కైవసం చేసుకొగా, మణికొండ మున్సిపల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు నాల్గొవ స్థానం కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులను ఘనంగా సత్కరించి ట్రోఫీలు అందజేశారు. మ్యాన్ ఆఫ్ది మ్యాచ్‌గా ఎన్నికైన సాయిచరణ్‌ని, రెండవ ఆటగానిగా శశిని సన్మానించడం జరిగింది. అసోసియేషన్ ముఖ్య సలహదారు అందె లక్ష్మణ్‌రావు,



అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాస్‌రావు, అసోసియేషన్ అధ్యక్షులు ఆనంద్, ఉపాధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, నర హరిశాస్త్రీ, సీతారామరాజు,రమేష్, రామిరెడ్డి, దేవందర్‌రెడ్డి, రాజు, అసిమ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవకు ప్రతిఒక్కరు ముందుకు రావాలి

- ఎంత కాలం ఉన్నామని కాదు సమాజానికి ఏమిచేసాం అనేది ముఖ్యం
- ప్రభుత్వ చీఫ్ విప్ పీఆర్ఓ మల్లారెడ్డి వెల్లడి



బుక్స్ పంపిణి చేస్తున్న దృశ్యం.

తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03)ః సమాజ సేవ చేయడానికి ప్రతిఒక్కరు ముందుకు రావాలని,సమాజంలో మనం ఎంతకాలం ఉన్నామని కాదు సమాజానికి, జాతికి మనం ఏమి ఇచ్చాము, ఏమి చేసాము అన్నదే ముఖ్యమని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, పీఆర్ఓ యాసా మల్లారెడ్డి పేర్కొన్నారు. బషీరాబాద్ మండలం నవాంగి గ్రామంలోని పాఠశాలలో చదువుతున్న యబ్భై మంది విద్యార్థులకు స్కూల్ బాగ్స్,సిట్టింగ్ మాట్స్, చెప్పులను సోమవారం నాడు పంపిణీ చేశారు. మహాత్మా జ్యోతి రావు పూలే బహుజన ఉత్తమ సామాజిక సేవ జాతీయ అవార్డు గ్రహిత ఐన మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎంతో ప్రతిభ ఉంటుందని, వారిని మరింత ప్రోత్సహించవలసిన అవసరం ఉన్నదని అన్నారు. పట్టణ ప్రాంతాలకు కొంత మంది సేవలు అందిస్తున్నారని,ఇలాంటి పరిస్థితుల్లో అంకిత ఫౌండేషన్ లాంటి వారు గ్రామీణ ప్రాంతాలకు సైతం సేవలు చేస్తున్నారని వాటిని ఆదర్శంగా తీసుకొని ప్రతిఒక్కరు ముందుకు రావాలని అన్నారు. పాఠశాలలో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు మధుసూదన్,మాజీ సర్పంచ్ వీరమని, గ్రామ పెద్దలు మధుసూదన్ రెడ్డి,వీరన్న,గాళ్ రెడ్డి,మైపాల్ రెడ్డి,కరణం మలహార్ రావు, వేణు పంతులు,చెన్న రెడ్డి,జనార్దన్ రెడ్డి,జర్నలిస్టు వెంకట్ రాం రెడ్డి,యూత్ నేతలు గోపాల్, సురేష్, రవి, లక్ష్మణ్ ,కాశప్ప, భీమ్ రెడ్డి, భార్గవ్ రెడ్డి,మొగులప్ప, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతుకల సభను జయప్రదం చేస్తాం

- నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులు కోస్గి మొగులయ్య



నియమాక పత్రం అందజేస్తున్న దృశ్యం.

చౌడాపూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03)ః చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో రాష్ట్ర దళిత సంఘాల నాయకులు వెంకట్,ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షుడు మొగుళ్ళపల్లి మొగులయ్య, మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు పరిగి అశోక్ ఆధ్వర్యంలో మందిపాల్ గ్రామ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడిగా కోస్గి మొగులయ్యను, ఉపాధ్యక్షుడిగా భవాని కుమార్‌ను, ప్రధాన కార్యదర్శిగా పుట్టపాటి నరసింహులును కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్నా మందిపాల్ ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడు మొగులయ్య మాట్లాడుతూ లక్ష డప్పులు వెయ్యి గొంతుకల సభను భారీ ఎత్తున చౌడాపూర్ మండల కేంద్రం నుంచి తరలివెళ్లి విజయవంతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులు పండుగ నరసింహులు, మల్కాపూర్ తిరుపతయ్య,కొత్తపల్లి వెంకటయ్య, చాకల్ పల్లి మాసయ్య, శ్రీనివాస్, మొగుళ్ళపల్లి వెంకటేష్,లింగంపల్లి జగదీష్, చౌడాపూర్ ప్రభు,భరత్, వీరాపూర్ మల్కయ్య, మందిపాల్ అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు శివకుమార్, శ్రీనివాస్,రాజు,వివిధ గ్రామాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల సహకారంతోనే మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమైంది

- పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి
- శివ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 03) : అన్ని వర్గాల ప్రజల సహకారంతో మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి సాధించామని పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి కాలనీకి చెందిన శివ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పాపం లక్ష్మణ్ యాదవ్, అధ్యక్షుడు సూర్య నాయక్‌ల ఆధ్వర్యంలో సోమవారం ఐదేళ్లు చైర్మన్‌గా పదివి కాలం పూర్తి చేసుకున్న బోయపల్లి కొండల్ రెడ్డిని యూత్ సభ్యులతో కలసి శాలువాతో సత్కరించి సన్మానం పత్రం ఫోటోను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ళు యువజన సంఘాలు, మహిళా సంఘాలు ప్రజల సహకారంతో మున్సిపాలిటీని వివిధ రంగాలలో రాష్ట్రంలోనే ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చి దిద్దడం జరిగిందని గుర్తు చేశారు. శివ యూత్ అసోసియేషన్ సభ్యులు తనపై



మాజీ చైర్మన్ కొండల్ రెడ్డిని సన్మానిస్తున్న శివ యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పాపం లక్ష్మణ్ యాదవ్ తదితరులు.

చూపిన అభిమానాలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కార్యదర్శి గోపాల కృష్ణ, ఉపాధ్యక్షుడు చెంచాల సాయి కుమార్, కనకేష్, రవి నాయక్, రవీందర్, శ్రీకాంత్, రాజ్ కుమార్, జి.వినోద్, దిగంబర్, అక్షయ్, నర్సింగ్, విఘ్నేష్, పి.వినోద్, రాజా, విజయ్, ఆకాష్, సత్యనారాయణ, డేవిడ్, కరణ్, శ్రీను, భాస్కర్, మహేందర్, వెంకట్, చింటూ, సుమన్, రాకేష్ పాల్గొన్నారు.

## భారతదేశం యొక్క సకల గుణనిధి, ధర్మానికి నిలువెత్తు రూపం శ్రీ సీతారామచంద్రమూర్తి

- ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 03)ః బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ సాయి నగర్‌లో శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో స్వామివారి నూతన విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన ఆయన, శ్రీ సీతారామచంద్రమూర్తి భారతీయ సంస్కృతికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బోడుప్పల్ వెస్ట్ అధ్యక్షుడు ఏర్పుల మహేష్, ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు కొమ్మిడీ మహిపాల్ రెడ్డి, నాయకులు పద్మ రెడ్డి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నేతాజీ విద్యాభవన్‌లో అక్షరభ్యాసం




కొడంగల్, ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్):

కొడంగల్ పట్టణంలోని శ్రీ నేతాజీ విద్యాభవన్ పాఠశాలలో సోమవారం వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం చిన్నారులతో అక్షరభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా 50 మందికిపైగా చిన్నారులతో సామూహిక అక్షరభ్యాసం చేయించినట్లు పాఠశాల డైరెక్టర్ మణిమాలరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వంశీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలో చిన్నారులతో అక్షరభ్యాసం



చిన్నారులతో అక్షరభ్యాసం చేయిస్తున్న మాజీ సర్పంచ్, అంగన్‌వాడీ టీచర్‌లు

కొడంగల్, ఫిబ్రవరి 3 (మేజర్‌న్యూస్): వసంత పంచమి సందర్భంగా సోమవారం కొడంగల్ మండలంలోని అన్నారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో అక్షరభ్యాసం చేయించారు. ముందుగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ టి.అనితాపకీరప్ప మాట్లాడుతూ వసంత పంచమి ప్రాముఖ్యతను వివరించారు. కేంద్రంలో చిన్నారులకు తప్పనిసరిగా పౌష్టికాహారం అందించాలన్నారు. ప్రభుత్వం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే ఆహారం ఎంతో బలవర్ధకమైందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు పిల్లల భవిష్యత్‌కు పునాది వేస్తాయని పేర్కొన్నారు. 3-5 ఏళ్లలోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించి వారికి విద్య నేర్పించేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆట వస్తువులు, పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు అరుణ, సంతోష, పంచాయతీ కార్యదర్శి ఆశప్ప పాల్గొన్నారు.

## శ్రీ విష్ణు శివాలయంలో కళ్యాణ మండపం భూమి పూజ



కళ్యాణం మండపానికి భూమి పూజ చేస్తున్న ఏఎంసి చైర్మన్ నరసింహులు యాదవ్

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03)ః మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం ఉద్దమర్రి శ్రీ విష్ణు శివాలయంలో కళ్యాణ మండపం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దాతల సహకారంతో కళ్యాణ మండపం నిర్మాణాన్ని మే నెలలో స్వామివారి కళ్యాణానికి ముందుగా పూర్తి చేస్తామని తెలిపారు. నిరుపేదలు తమ వివాహాలను ఇక్కడ నిర్వహించుకునేలా ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. దాతలు విరాళాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్, పట్ట బాల్ నర్సింహా, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, సీనియర్ నాయకులు నేమూరి విష్ణు గౌడ్, బొద్దుల ప్రసాద్, రాజిరెడ్డి,గుర్రం బస్వారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి, 03): ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించేలా సరస్వతీ అమ్మవారి కటాక్షం ఉండాలని సెయింట్ పాల్స్ హైస్కూల్ డైరక్టర్ కిషోర్ కుమార్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని అవుశాపూర్‌లో గల సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో వసంత పంచమి సందర్భంగా ఆయన పాల్గొని విద్యార్థులతో కలిసి సరస్వతీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరక్టర్‌లు విజయ్, లక్ష్మినారాయణ, వరప్రసాద్, శ్రవణ్, ప్రధానోపాధ్యాయురాలు సుశీల సింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**● 5న నవాబుపేట్‌లో రైతు దీక్ష... ● ముఖ్య అతిథిగా హాజరుకానున్న మాజీ మంత్రి సభితా రెడ్డి**

**● విలేకర్ల సమావేశంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి**

నవాబుపేట మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03):
కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరు గ్యారంటీల పేరుతో ఆఫ్ గ్యారంటీ మాత్రమే అమలు చేశారని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దయాకర్ రెడ్డి విమర్శించారు.సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలులో చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. కేవలం ఉచిత బస్సు ప్రయాణంతో సరిపెట్టారని ఆరోపించారు. ఆడబిడ్డలకు ఒక్కొక్కరికి నెలకు 2500 చొప్పున ఇస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. రైతులందరికీ రుణమాఫీ చేశామని చేయకుండా రైతులను మోసం చేశారన్నారు.స్థానిక సంస్థల్లో ఎన్నికలలో కాంగ్రెస్ నేతలను రైతులు నిలదీస్తారని అన్నారు.రైతు భరోసా 15000 ఇస్తామని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు. కచ్చితంగా జనవరి 26న రైతులకు ఇస్తామన్న రైతు భరోసాను ఇవ్వలేదని అన్నారు.పన్నెండు వేల కాదు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పదిహేను వేలకు ఖాతాల్లో జమ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.వానకాలం పంటకు ఎగ్గగొట్టిన రైతు బంధు కూడా రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ నేతలు ఓటు వేయమని అడుగుతే ముందు బాకీ తీర్చేకే ఓటు వేస్తామని రైతులు అంటున్నారని అన్నారు. రైతుల తరపున కొట్లాడుతూనే ఉంటామని అన్నారు.ఐదవ తేదీన రైతు దీక్ష ఉంటుందని రైతులందరూ బిఆర్ఎస్ కార్యకర్తలు అందరూ పాల్గొనాలని కోరారు.దీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి పాల్గొంటారన్నారు. అనంతరం రైతు దీక్ష గోడపత్రికను రిలీజ్ చేశారు.


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు.

ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు భరత్ రెడ్డి,సలహాదారులు విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ శాంతి కుమార్, జనరల్ సెక్రెటరీ మహేశ్వర్ రెడ్డి ,కోశాధికారి జగన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ మాణిక్ రెడ్డి,ఉపాధ్యక్షుడు ఆసిఫ్ ఖాన్ ,యువత అధ్యక్షులు సంతోష్ రెడ్డి, బీసీ సెల్ శ్రీకాంత్ గౌడ్, ఎస్ సి సెల్ కావలి రాజు, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, కార్యనిర్వాక కార్యదర్శి మాణిక్ రెడ్డి ,మైనార్టీ అధ్యక్షులు ఇబ్రహీం, సోషల్ మీడియా అధ్యక్షులు టి.శేఖర్, వినోద్ కుమార్, పార్టీ ముఖ్య నాయకులు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# సాయికుమార్ కుటుంబానికి అండగా ఉంటాం

**● స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



నివాళులర్పిస్తున్న దృశ్యం

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 03) : మంచిరేవుల గ్రామానికి చెందిన సిహెచ్ సాయి కుమార్ అకాల మృతి పార్టీకి తీరని లోటని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. సాయికుమార్ అకాల మృతి చె ందడంతో బంధువులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషుల ఆధ్వర్యంలో 40 రోజుల సంతాప సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయికుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, చేవెళ్ల కాంగ్రె స్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భారత్, లు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి రూ.13 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ యాదవ్, విజయ్, ఆర్య భీమ్ రాజ్, బంధువులు, గ్రామ పెద్దలు, పలు సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ మేధావులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణీ అంటే అధికారులకు ఇంత అలుసా....?

**ఇద్దరు అధికారులు హజరు**

పెద్దేముల్, మేజర్‌న్యూస్(పిబ్రవరి 03)ః ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరుగు ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సరైన సమయానికి హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అదేశాలున్నా, సోమవారం నాడు పెద్దేముల్ ఎంపీడీఓ కార్యాలంలో జరిగిన ప్రజా వాణి కార్య క్రమంకు పూర్తి స్థాయిల్లో అధికారులు లేక తుతు మంత్రంగా సాగింది. జవాబు దారి అధికారులు లేక కొంత మంది పిర్యాదు దారులు ప్రజావాణికి వచ్చి వెను తిరిగినట్లు సమాచారం.రెవెన్యూ, మండల పరిషత్,విద్యుత్,అటవి శాఖ, ఐకేపీ,వైధ్య,విధ్యతో పాటు అన్ని శాఖల అధికారులు ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1గంట వరకు హజరు కావలసి ఉంది.కాని ఎంపీఓ రతన్‌సింగ్, ఉపాధి హమి ఏపీఓ నర్సిములు తప్ప ఏ అధికారి ప్రజావాణికి హజరు కాలేదు. అధికారులు లేనిది ప్రజా వాణి ఎందుకు నిర్వహిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వారంలో ఓ రోజు జరుగు ప్రజావాణి కార్యక్రమంకు అధికారులు హజరుకాకపోవడం ఎంత వరకు న్యాయమంటున్నారు. సమావేశంకు వచ్చిన అర్జీదారులు సంబందిత అధికారులు లేక అక్కడ ఉన్న అధికారులకు ఇచ్చి వెళ్లిపోతున్నారు.ఇప్పటికై ఉన్నతాధికారులు స్పందించి సోమవారం నాడు జరుగు ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు పాల్గోనేల చుడాలని మండల ప్రజలు కోరుతున్నారు.



పెద్దేముల్ ప్రజా వాణీకి హజరైన ఇద్దరు అధికారులు.

★ ప్రజావాణికి ఒక్క అర్జీ...

పెద్దేముల్ గ్రామానికి చెందిన రైతు దోరటి పాండు సర్వే నెంబర్-90-ఈలో కరెంటు వైర్లు వ్రేలాడుతున్నాయి. దీంతో ప్రమాదం ఉంది వెంటనే వాటిని బాగుచేయాలని పిర్యాదు వచ్చినట్లు ఎంపీఓ రతన్‌సింగ్ తెలియచేశాడు.

# మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ జాబితాపై సమావేశం

**● ఎంపిడిఓ సరిత**




కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03):గ్రామపంచాయతీ వార్డు సప్లిమెంటరీ ఓటర్ జాబితాపై సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి సరిత సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వార్డుల్లో కొత్త ఓటర్లును చేర్చడం జరిగిందని, అట్టి జాబితా పై మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు రాజకీయ ప్రతినిధులతో అభ్యంతరాలపై సమావేశం నిర్వహించడం జరుతుందని ఎంపిడివో పేర్కొన్నారు.

# ఎంపీ లాడ్స్ నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే

చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 3)ః
గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో రూ.5లక్షల ఎంపీ లాడ్స్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మోడీ నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి సాధిస్తుందన్నారు. ప్రతి గ్రామానికి కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరై గ్రామాలు అభివృద్ధి సాధిస్తున్నాయని తెలిపారు. ఎంపీ లాడ్స్‌తో చేపట్టిన సీసీ రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తి సూచించారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సామ మాణిక్యరెడ్డి, మాజీ ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, నాయకులు శర్వలింగం, ఆడేట్ల శ్రీనివాస్, ఇంద్రసేనారెడ్డి, మల్లేష్, జైపాల్‌గౌడ్, యాదిరెడ్డి, మాధవ్‌రెడ్డి, మాణిక్యరెడ్డి, జాఫర్, రవీందర్‌గౌడ్, ఉమార్, మోసిన్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో పతకాలు సాధించిన పోలీస్ అధికారులను సన్మానించిన ఎస్పీ కె.నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 03)ః జనవరి 28 నుండి ఫిబ్రవరి 01 వరకు కరీంనగర్ లో జరిగిన 3వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ - గేమ్స్ మీట్‌లో జిల్లా పోలీస్ అధికారులు 7 పతకాలు సాధించడం జరిగింది.ఇట్టి అధికారులను జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి సోమవారం జిల్లా పోలీస్ కార్యలయంలో అభినంధించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ..... రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా నుండి 7 పతకాలు సాధించడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు.ముందు ముందు వచ్చే పోటీలలో జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున మరిన్ని పతకాలు సాధించాలనే లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ గేమ్స్ - స్పోర్ట్స్‌లలో నిత్యం పాల్గొనేటట్లు అలవాటు చేసుకోవాలని తెలిపారు. గేమ్స్ - స్పోర్ట్స్ వలన పోలీసులకు మోటివేషన్‌తో పాటు, నైపుణ్యాలను ప్రోత్సహిం చేందుకు ఉపయోగపడుతుందన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని, క్రీడల్లో ఎంత ప్రతిభ కనబరిచారో ముఖ్యమని అన్నారు.అబ్దుల్ మన్సూర్ కనోయింగ్‌లో వెండి పతకం, కె.స్వాతి హైజంప్ లో వెండి పతకం, టి.ప్రకాష్ బాక్సింగ్ లో కాంస్య పతకం, ఏ.శివ దర్శన్ హై జంప్ లో కాంస్య పతకం, ఎన్ శ్రీను,జి.శ్రీనివాస్‌లు టైక్వాండోలో కాంస్య పతకం, రవీందర్ స్విమ్మింగ్‌లో కాంస్య పతకం సాధించడం జరిగింది. జిల్లా అధికారులు రెండు వెండి 5 కాంస్య పతకాలు మొత్తం 7 పతకాలు సాధించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా వికారాబాద్ ఏఆర్ డిఎస్‌పి వీరేశ్, ఆర్ఐ లు అంజాత్ పాషా, డేవిడ్, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు, పతకాలు సాధించిన పోలీస్ అధికారులు ఏ.శివ దర్శన్, అబ్దుల్ మన్సూర్, స్వాతి, ప్రకాష్, ఎన్.శ్రీను, రవీందర్, జి.శ్రీనివాస్ లు తదితరులు పాల్గొన్నారు.


పతకాలు సాధించిన అధికారులను సన్మానిస్తున్న ఎస్పీ నారాయణ రెడ్డి.

# జన విజ్ఞాన వేదిక సైన్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

**● శాస్త్రీయ స్ఫూర్తిని పెంపొందించేందుకు అభినవ ప్రయత్నం**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03)ః విద్యార్థుల్లో శాయ దృక్పథాన్ని పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక కృషి అభినందనీయం అని మేడ్చల్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ నంద్యాల కోటిరెడ్డి ఐపీఎస్ పేర్కొన్నారు. సోమవారం ఆయన పెట్ బషీర్ బాద్ లోని డిసిపి కార్యాలయంలో జన విజ్ఞాన వేదిక (జెవివి) రూపొందించిన 2025 సైన్స్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... భారత శాస్త్రవేత్తల ఆవిష్కరణలతో రూపొందిన ఈ క్యాలెండర్ విద్యార్థులకు గొప్ప ప్రేరణనిస్తుంద న్నారు. విద్యార్థుల్లో శా య దృష్టి పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని అభినందించారు. జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ మరియు సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గోళ్ళమూడి రమేష్ బాబు మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు ఉచితంగా క్యాలెండర్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. భారత శాస్త్రవేత్తల ప్రేరణతో విద్యార్థులు కూడా భవిష్యత్తులో దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెవివి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కోశాధికారి జెన్నీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నైపుణ్యతలను పెంపొందించడానికి ఏఐడి ఎడ్యు శిక్షణ కార్యక్రమం దోహదం

**● డైరెక్టర్ డాక్టర్ దివ్యా నల్ల**

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 03) : మారుతున్న విద్యా విధానానికి అనుగుణంగా విద్యార్థులలో అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను పెంపొందించుకునే విధంగా డిజిటలైజేషన్ ఆఫ్ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా నాలుగు కళాశాలలు ఎంపిక కాగా అందులో నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఒకటిగా నిలవడం గర్వంగా ఉందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ దివ్య నల్ల అన్నారు. పోచారం మున్సిపాలిటీ కాచవాని సింగారం పరిధి దివ్యానగర్‌లోని నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నేపాల్, యూరోపియన్, ఈ యు దేశాల ఆర్థిక సహకారంతో యాక్సెసిబల్ ఇంక్లూజివ్ డిజిటలైజ్డ్ మేనేజ్మెంట్ ఎడ్యుకేషన్ (ఎఐడి ఎడ్యు) అంతర్జాతీయ స్థాయి 5 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని వివిధ దేశాల ప్రతినిధులతో కలసి సోమవారం జ్యోతి ప్రజ్వాల చేసి ప్రారంభించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ఆయాదేశాల విశ్వవిద్యాలయాల శిక్షణ సంస్థలు పలు ఒప్పందాలు చేసుకోవడం జరిగిందని, దీని ద్వారా విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యత పెంపొందించడంతో పాటు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడుతాయని అన్నారు. శుక్రవారం వరకు జరుగు కార్యక్రమాలలో విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రొఫెసర్లతో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తదితర అంశాలపై ప్రత్యేకమైన శిక్షణ ఇవ్వనున్నారని తెలిపారు ఎఐడి ఎడ్యు కార్యక్రమంలో భాగంగా అత్యుత్తమ బోధన, మౌలిక సదుపాయాలు, వనరుల ఆధారంగా దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన కళాశాలలో నల్ల మల్లారెడ్డి కళాశాల ఉండడం ఆనందకరమైన విషయమని పేర్కొన్నారు. ఈ శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికేట్లు అందిస్తారని


జ్యోతి ప్రజ్వాల చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం.

అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంఆర్ఈసి డాక్టర్ స్నేహ నల్ల, నేపాల్ కు చెందిన డాక్టర్ సుభాష్ శ్రేష్ఠ, డాక్టర్ రిష బొకెనాల్, డాక్టర్ సరోజ్ శ్రేష్ఠ, ఆస్ట్రియా కు చెందిన డాక్టర్ రూపర్డ్ బునావర్, లెజియా వాస్కలిన్, బాంబేకు చెందిన వివేకనంద ఎడ్యుకేషన్ సొసైటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ కు చెందిన డాక్టర్ షాలిని బేరియర్, డాక్టర్ సతీష్ బివేల్వార్, బిఐఎం టెక్ నుండి డాక్టర్ హేమాన్ష్ తివారీ, డాక్టర్ శ్రేయ మిశ్రా, డాక్టర్ అనుభవ్ మిశ్రా, డాక్టర్ ఓం గుప్తా, డాక్టర్ వీర్ దేవ్ రత్న, ఎన్ఎంఆర్ఈసి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్.వి.రమేష్, ఆధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ స్థానాలను సవరించాలని వినతి


సూపరిండెంట్‌కు వినతి పత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొడంగల్, ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్) :
దుద్యాల మండలంలో ఎంపీటీసీ స్థానాలను సవరించాలని సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సూపరిండెంట్ శ్రీనివాస్‌కు బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందించారు. 7 ఎంపీటీసీ స్థానాలకు బదులుగా 8 ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజల అభిప్రాయంతో సంబంధిత ఎంపీటీసీ పరిధిలో దూరంగా ఉన్న పంచాయతీలను తొలగిస్తూ దగ్గర ఉన్న పంచాయతీలను కలుపుతూ ఎంపీటీసీ స్థానాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం 7 ఎంపీటీసీ స్థానాలను 8 కి పెంచుతూ దుద్యాల, హకీంపేట్, లగచర్ల, ఆర్‌బీ తండా, ఈర్లపల్లి, సంద్రకుంట తండా, గౌరారం, సాగారం తండా, హంసన్‌పల్లి, ఎక్కచెరువు తండా, కుదురుమళ్ల, సంగాయిపల్లి, ఆలేడ్, చిలుముల్‌మైలారం, నాజ్‌ఖాన్‌పల్లి, సత్తర్‌కుంట తండా, చెట్టుపల్లితండా, దుద్యాల, అల్లిఖాన్‌పల్లి, పోలెపల్లి ఎంపీటీసీ స్థానాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చాంద్‌పాష, సీనియర్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, మడిగే శ్రీనివాస్, నరేశ్‌గౌడ్, బసిరెడ్డి, కవిత, శాసం వెంకటయ్య, టి.రమేశ్, మాజీ సర్పంచ్‌లు బసప్ప, రాజునాయక్, గోపాల్‌నాయక్, మేకల రాజు, అప్పర, పి.శ్రీనివాస్, సాయిలు, యం.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 03)ః
దోమ మండల పరిధిలో ని బాస్ పల్లి గ్రామంలో సోమవారం ఉదయం గార్థుల అంజిలయ్య మరణించిన విషయం తెలుసుకున్న పరిగిశాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి తను అందుబాటులో లేకున్నా గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మజీ సర్పంచ్‌అయిన టి. అనంతయ్య, పద్మశ్రీనివాస్, అతని అనుచరుల ద్వారా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, తక్షణ సహాయంగా కుటుంబ సభ్యురాలికి రూ. 5000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచు టీ.అనంతయ్య, పద్మ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లారెడ్డి, జి కృష్ణ,మాజీవార్డు నెంబర్ టి.వెంకటయ్య, ఎం కృష్ణయ్య, ఎం.వెంకటయ్య,ఎం. అంజిలయ్య, రాజు,ఇతర కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్ పిర్యాదు

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 03) : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని పోచారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్ సోమవారం ప్రజావాణిలో పిర్యాదు చేశారు. పోచారం గ్రామం పరిధిలోని సర్వే నంబర్ 10/2లో అశోక బిల్డర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపని ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేపట్టడంతో పాటు ఎస్‌టిపి ప్లాంట్ నిర్మించక పోవడంతో డ్రైనేజీ నీళ్ళు మా భూములోకి వస్తున్నాయని పిర్యాదులో పేర్కొన్నారు. యంనంపేట్ పరిధిలోని సర్వే నంబర్ 92,93,94,95,123పి,124పిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారని, 123పి, 124పి సర్వే నంబర్లలో బొంతకుంట వాగు ఉన్నప్పటికి రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు అనుమతులు ఇవ్వడంతో ఇట్టి వాగును మట్టితో చదును చేశారని పిర్యాదులో తెలిపారు. యంనంపేట్ పరిధి సర్వే నంబర 90లో పార్కు స్థలాన్ని గరుడాద్రి రియల్ ఎస్టేట్ సంస్థ ఆక్రమించుకోవడంతో పాటు 3ఎకరాల స్థలంలో సెల్లార్ తవ్వకాలు చేపడుతున్నారని, పార్కు నుండి వెళ్లాడానికి అనుమతులు కమిషనర్ ఇచ్చాడంటూ సదర్ సంస్థ రోడ్డు పనులు చేపడుతున్నారని పేర్కొన్నారు. పోచారం పరిధిలోని సర్వే నంబర్ 44లో అనుమతులకు మించి పదుల సంఖ్యలో 6,7 అంతస్తులు నిర్మించారని, దీనికి డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక పోవడంతో ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారులు పిర్యాదుపై తగు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

## సుధిక్ష ఇండస్ వ్యాలీ స్కూల్‌లో ఘనంగా వసంత పంచమి...


అక్షర అభ్యాసం చేయిస్తున్న భాస్కర్ యోగి.



పరిగి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03)ఃవసంత పంచమి సందర్భంగా పరిగి పట్టణంలోని సుదిక్ష ఇండస్ వ్యాలీ పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త రచయిత డా శ్రీ భాస్కర యోగి హాజరై ప్రసంగించారు. మన వేద కాలం నుండి నూతన అభ్యాసం ప్రారంభం వసంత పంచమి రోజు శ్రీ సరస్వతి మాత జన్మదిన పురస్క రించుకొని నిర్వహిస్తున్నారని అంద రు విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని వారు సూచిం చారు, తెలుగు భాషలోని 56 అక్షరాలు మన భరత ఖండంలోని 56 దేశంలో ని సూచిస్తాయని ఈవిధంగా అక్షరాలను రూపొందించడం జరిగిందని తెలిపా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వీరేశం ప్రధానోపాధ్యాయులు సునీ ల్ కుమార్, వార్ల ఆంజనేయులు కె.కిష్టయ్య యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈ నెల 7 లోపు స్టాఫ్ నర్స్ పోస్టులకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ రిమార్కులను సరి చేసుకోవాలి

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 03)ః
SNCU, MHN & NCDĐèþ$$Ë నందు ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్స్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రొవిజినల్ మెరిట్ జాబితా జిల్లా అధికారిక వెబ్సైట్ vikarabad.telangana. gov. in నందు పొందుపరచనైనదని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ పేర్కొన్నారు. లిస్టులో రిమార్క్స్ నందు సూచించిన అభ్యంతరాలను సరి చేసుకొనుటకు నేటి నుండి 7వ తేదీ వరకు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అప్లికేషన్ కు జత చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయములోని రెండు అంతస్తులోని ఎస్- 17 నందు గల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. గడువు ముగిసిన తర్వాత ఎలాంటి అభ్యర్ధనలు స్వీకరించడం అనుమతించబడవు అని తెలిపారు.

# లక్షల డప్పులతో దండోరా వేయుటకు పిలుస్తుంది...

- ఊరు వాడ కలిసి హైదరాబాదుకు రమ్మని డప్పు పిలుస్తోంది
- పద్మశ్రీ మందకృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్
- బాలాపూర్ మండలం ఇన్చార్జి తొట్ల శ్రీనివాస్ మాదిగ




బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 03): లక్షల డప్పుల-- వేల గొంతుల మహా ప్రదర్శన కోసం దండోరా వేయమని డప్పు పిలుస్తుంది...ఊరు వాడా కలిసి హైదరాబాదుకు రమ్మని డప్పు పిలుస్తోందని ఎమ్మార్పీఎస్ బాలాపూర్ మండల ఇన్చార్జి తొట్ల శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు. పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఊరురా వాడ వాడల లక్షల డప్పులు వేల గొంతుకుల మహా ప్రదర్శన కోసం ఈనెల 7వ తేదీన దండోరా వెయ్యమని ఊరు వాడా కలిసే హైదరాబాదుకు రమ్మని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపు ఇచ్చారు. మండే మాదిగల గుండె చప్పుడు భారతావనికే కాదు యావత్తు ప్రపంచానికి తెలిసేలా తనపై దరువు వేయమని డప్పు పిలుస్తోంది అన్నారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్ల వర్గీకరణ పోరాటం ఫిబ్రవరి 7 నెరవేరాలా చేయాలని తమపై వేసే దరువు మాదిగ జాతి ఆవేదన ప్రపంచానికి వినిపించేలా ప్రతిధ్వనించాలని ముక్తకంఠంతో మాదిగలు పిలుపునిచ్చారు. నువ్వు మాదిగవైతే నన్ను నీ సంకలో పెట్టుకొని మాదిగ జాతి ఆడబిడ్డ (భాగమతి) కోసం కట్టిన భాగ్యనగరానికి డప్పు కు పట్టం కట్టి కట్టడం కోసం రమ్మని పిలుస్తున్నామని తొట్ల శ్రీనివాస్ మాదిగ పిలుపు ఇచ్చారు.

# కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్లకు పెద్దపీట



కందుకూరు, మేజర్ న్యూస్( ఫిబ్రవరి 03)కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్లకు పెద్దపీట వేసి పేద ప్రజలను ఇంకా పేదలుగా చేసే బడ్జెట్ గా ఉందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి రామచందర్, సిపిఎం పార్టీ కందుకూరు మండల కార్యదర్శి బుట్టి బాలరాజు పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి సీతారామన్ ఆదాని అంబానీ లాంటి బడా పెట్టుబడిదారులకు లాభం చేకూర్చే విధంగా పేద మధ్య తరగతి రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని సోమవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను శ్రీశైలం హైవేపై దద్దం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఉపాధి కూలీలకు పని దినాలు పెంచడం లేదని ఉన్నపని దినాలను తగ్గించి బడ్జెట్ను కేటాయించలేదని రైతులకు బడ్జెట్లో ఎలాంటి కేటాయింపులు చేయలేదని కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని బడా పెట్టు పెట్టుబడిదారులకు ప్రజల సొమ్మును దోచిపెట్టె బడ్జెట్ గా ఉందని వారు విమర్శించారు ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో బడ్జెట్ను కేటాయించి తెలంగాణకు మొండి చేయి చూయించండి పేదలకు సంబంధించిన విద్య వైద్యం ఉపాధి రంగాలకు బడ్జెట్లో ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదని మసిబూసి మారేడు గాయ చేసే విధంగా పేద మధ్య తరగతి బడ్జెట్ని బిజెపి నాయకులు గొప్పలు చెప్తున్నారని ఇది సామాన్యులకు ఎంతవరకు ఫలాలు ఇస్తుందని వాళ్ళు ప్రశ్నించారు నిర్మల సీతారాం గారు ప్రవేశపెట్టిన బడ్జెట్ ను సిపిఎం పార్టీగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అసమర్థులు అందలమెక్కితే ఇలాగే ఉంటుందని సంపన్నుల కొమ్ముగాయడం వదిలేసి పేదలను బాగు చేయడం కోసం బడ్జెట్ లో కేటాయించాలని లేనిపక్షంలో పోరాటాలను ఉధృతం చేసి బిజెపి ప్రభుత్వాన్ని గద్దధిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు శ్రీశైలం, నాయకులు అంజయ్య, గుడిసెల సంఘం అధ్యక్షులు శేఖర్, గుడిసెల సంఘం నాయకులు సత్యం, మహిళా సంఘం నాయకురాలు సంచల, అరుణ, రాజమణి, జంగమ్మ, మహేందర్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు. ★★సిపిఎం పార్టీ కందుకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఇండ్ల స్థలాలు చూపించాలని ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి కి లబ్ధిదారులతో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా సభ్యులు దుబ్బాక రామచందర్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుట్టి బాలరాజు మాట్లాడుతూ... గత 16 సంవత్సరాల క్రితం 788 సర్వే నంబరు లో 183 మందికి 60 గజాల చొప్పున పట్టా సర్టిఫికెట్లు ఇచ్చారని, 107 సర్వే నంబర్లు 330 మందికి పట్టా సర్టిఫికెట్ ఇచ్చారని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గతంలో అనేక పోరాటాలు నిర్వహించి గుడిసెలు వేసుకొని అక్కడే నివసిస్తున్న పేదల గుడిసెలను పోలీసులతో గత టీఆర్ఎస్ ప్రభుత్వం కూల్చి వేసిందని, ఆ సందర్భంగా మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి అందరికీ రోడ్లు వేసి లేఅవుట్ తయారు చేసి రెండు నెలలలో ఇంటి స్థలాలు చూపిస్తామని చెప్పడం జరిగిందని కానీ ఎన్నికల సందర్భంగా దానితోపాటు 107 సర్వే నంబర్లు మరొక 330 మందికి కొత్తగా సర్టిఫికెట్లు అందజేశారని కానీ ఇంతవరకు ఎలాంటి సర్వే చేయకపోవడం స్థలాలు చూపించకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇంతకంటే మునుపు గత నెల రోజుల క్రితం ఆర్డిఓ గారిని లబ్ధిదారులతో కలిసి వినతిపత్రం ఇవ్వగా త్వరలోనే సర్వే చేయించి పరిష్కారం చూపుతామని హామీ ఇవ్వడం జరిగింది కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో సిపిఎం పార్టీ లబ్ధిదారులతో కలిసి మరో ఆర్డీవో ను కలవడంతో సానుకూలంగా స్పందిస్తూ రెండు రోజులలో నేను ఆ యొక్క ఇంటి స్థలాలకు సంబంధించిన భూముల వద్దకు వచ్చి పరిశీలించి సమస్య పరిష్కరిస్తానని సర్వే చేయించి ఇండ్ల స్థలాలు చూపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది మాకు ఇండస్థలాలు చూయిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆర్డీవో గారికి సిపిఎం పార్టీ మరియు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు భారతీయ జనతా పార్టీపై కాంగ్రెస్ పార్టీ నిరసన ధర్నా

★కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం...కాంగ్రెస్ ముఖ్య నేతలు నిరసన



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 03): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ పట్ల వివక్షకు నిరసనగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు నిరసనతో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. బీహార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఇచ్చిన ప్రాధాన్యత తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వలేదని అలా ఇవ్వకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉన్నత విలువలతో కూడిన విద్యను అందిస్తాం



మహేశ్వరం,మేజర్న్యూస్ (ఫిబ్రవరి 3): ఉన్నత విలువలతో కూడిన విద్యను అందిస్తామని మేనేజింగ్ డైరెక్టర్ చింతల సంగమేశ్వర గుప్త అన్నారు.సోమవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా ప్రారంభిస్తున్న శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్లో వసంత పంచమి శుభ దినాన్ని పురస్కరించుకొని శ్రీ రేణుకా రాజరాజేశ్వరి పీఠం వారి మెల్లూరి నవీన్ శర్మ ఆధ్వర్యం లో రుద్ర సహిత నవ చండీ యాగం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ చింతల సంగమేశ్వర గుప్త మాట్లాడుతూ.. విద్యార్థులకు మంచి విజ్ఞానాన్ని అందించేదుకు తుక్కుగూడ లో అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా సంస్థను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ యాగం నిర్వహించడం వల్ల లోక కళ్యాణం, అందరికీ శుభం కలుగుతుంది అని ఛైర్మన్ బిట్ల శ్రీనివాస రెడ్డి తెలిపారు. వసంత పంచమి రోజున అక్షరాభ్యాసం కొరకు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో వచ్చి పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చింతల మనీష్ గుప్త, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, తుక్కుగూడ మాజీ ఛైర్మన్ కాంటేకార్ మధుమోహన్, కౌన్సిలర్లు యాదగిరి రెడ్డి, ఎరుకల శివకుమార్ గౌడ్ , బాదవాత్ రవి నాయక్, రెడ్డిగల సుమన్ ప్రిన్సిపాల్ సుమొనా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను విజ్ఞానవంతులుగా తయారు చేయాలి



మహేశ్వరం,మేజర్న్యూస్(ఫిబ్రవరి 3): విద్యార్థులను విజ్ఞానవంతులుగా తయారుచేయాలని మాజీ ఛైర్మన్ కాంటేకార్ మధుమోహన్ అన్నారు. సోమవారం తుక్కుగూడ మున్సిపాలిటీలోని శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించిన వసంత పంచమి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఛైర్మన్ మాట్లాడుతూ శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ చదువుతున్న విద్యార్థులకు సత్ప్రవర్తన వివేక వంతులను చేసి సమాజానికి అందించవలసిందిగా స్కూల్ యజమాన్యానికి సూచించారు నేటి బాలలే రేపటి పౌరులు అన్న విషయం స్కూల్ యజమాన్యం గ్రహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోధ యాదగిరి రెడ్డి,ఎరుకల శివకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నోటీసు బోర్డులో అనుబంధ ఓటర్ల జాబితాలు

### 13 ఎంపీటీసీ స్థానాలకు



మహేశ్వరం,మేజర్న్యూస్ (ఫిబ్రవరి 3):మహేశ్వరం మండలంలోని 13 ఎంపీటీసీలకు గాను జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల సంఘం అధిరుల ఆదేశానుసారం సోమవారం నోటిఫికేషన్ ప్రకారం గ్రామ పంచాయితీఎన్నికల అనుబంధ ఓటర్ల జాబితాను మండల పరిషత్ కార్యాలయంతో పాటు 30 గ్రామపంచాయితీ కార్యాలయల్లో ప్రదర్శనకు ఉంచినట్లు ఎంపీడీవో శైలజారెడ్డి తెలిపారు.ఎంపీవో రవీందర్రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**అంతర్జాతీయ కరాటే పోటీలలో పాల్గొననున్న జీకే కరాటే అకాడమీ విద్యార్థులు**



తుర్కయంజాల్, మేజర్ న్యూస్, ( ఫిబ్రవరి 03) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నంలో నిర్వహించే రెండవ అంతర్జాతీయ పోటీలలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి మన్నెగూడ కాలనీలోని జీకే కరాటే అకాడమీ విద్యార్థులు పాల్గొంటారని కరాటే మాస్టర్ గణేష్ తెలిపారు.ఫిబ్రవరి 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు జరిగే పోటీలలో కరాటే మాస్టర్ గణేష్, ఫిమేల్ కోచ్ కవిత సారాధ్యంలో శిక్షణ పొందిన 9 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని తప్పకుండ విజయం సాధిస్తామన్నారు. కటా, కుమితే విభాగాలలో విద్యార్థులు పోటీలను కొనసాగిస్తారని ఆయన తెలిపారు.

# సూర్యుడు ప్రత్యక్షదైవం

- సూర్యుడు నమస్కార ప్రియుడు
- సూర్యునికి ఉదయాన్నే చేసే నమస్కారం సంధ్యావందనం
- నేడు రథసప్తమి సందర్భంగా సూర్య దినపత్రిక ప్రత్యేక కథనం



సూర్యుడు ప్రత్యక్ష దైవం... నమస్కార ప్రియుడు.. సూర్యునికి ఉదయాన్నే చేసే నమస్కారము సంధ్యావందనం. సూర్య భగవానుడు సమస్త ప్రాణకోటికి జీవనాధారం. సృష్టిలయలైన కాలానికి సూర్యుడు అధిపతి. సమస్త లోకానికి వెలుగులను ప్రసాదిం చేవాడూ... నమస్కార ప్రియుడు... ప్రతిరోజూ సూర్య నమస్కారం చేస్తే ఆరోగ్యం బాగుం టుందని సుఖ సంతోషాలు కలుగుతాయని పెద్దల మాట.. అటువంటి సూర్యుని జయంతి రథసప్తమని నేడు మంగళవారం సప్తాశ్వారూ ఢుడై ప్రత్యక్షంగా దర్శనమిచ్చే ఏకైక దేవతాస్వ రూపుడు, భానుడు ఆదిత్యుడు, అర్కుడు, ధనక రుడు, రవి, అరుణుడు వంటి ఎన్నో పేర్లతో పిలవబడే సూర్యుడు కశ్యపుడు అతిధులకు మాఘశుద్ధ సప్తమి తిదినాడు జన్మించాడు. ఈ జయంతి (రథసప్తమి) సందర్భంగా సూర్యారాధన చేస్తారు.

**మేడ్చల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 3) :** సూర్యుడు ప్రత్యక్ష దైవం. సమస్త ప్రాణికోటికీ జీవాధారం. సృష్టిలయలైన కాలానికి సూర్యుడు అధిపతి. సమస్త లోకానికీ వెలుగులను ప్రసాదిం చేవాడూ నమస్కార ప్రియుడు సూర్యుడు. సూర్యునికి ప్రతిరోజూ నమస్కారం చేస్తే ఆరోగ్యం బాగుంటుందని సుఖ సంతోషాలు కలుగుతాయని పెద్దల మాట. అటువంటి సూర్యుని జయంతి (రథసప్తమి) నేడు. ఈ జయంతి సందర్భంగా భక్తులు సూర్యారాధన చేస్తారు. వేదం ప్రకారం సూర్యగమనం ఏడు గుర్రాలు పూన్చిన బంగారు రథం మీద సాగుతుంది. సూర్యరథానికి ఒక్కటే చక్రం. ఆకులు ఆరు, గుర్రాలు ఏడు. సూర్యగమనం రెండు విధాలుగా ఉంటుంది. ఆషాఢ మాసం నుండి పుష్యమాసం వరకు గల సూర్యగమన కాలాన్ని దక్షిణాయనంగా పేర్కొంటా రు. సూర్యుడు మకరరాశిలో ప్రవేశించడంతో ఉత్తరాయనం ప్రారంభమవుతుంది భానుణ్ని ఉదయం వేళలో బ్రహ్మ స్వరూపంగాను మధ్యాహ్న సమయంలో ఈశ్వరునిగాను సాయం సమయంలో విష్ణు స్వరూపంగా భావిస్తారు. రథ సప్తమి రోజున సూర్యోదయానికి ముందే పిల్లలు, పెద్దలు నిద్రలేచి ఏడు జిల్లేడు ఆకులు రేగిపండ్లు తలపై ఉంచుకుని స్నానం చేయాలి. స్నానం చేసేటప్పుడు "సప్త సప్త మహాసప్త సప్తద్వీపా వసుంధ ! సప్తజన్మకృతం పాపం మకరే హన్తి సప్తమి !" అనే శ్లోకం చదువుతూ స్నానం చెయ్యాలి. తరువాత సూర్య నమస్కారం చేసి తులసికోట ముందు ముగ్గుతో అలంకరిస్తారు. సూర్యునికీ ఎరుపురంగు అంటే



ఇష్టం కనుక ఎరుపు రంగు పూలతో పూజించి నేతితో వెలిగించిన దీపం శ్రేష్ఠం కనుక నేతి దీపాలు వెలిగించాలి. ఒక పాత్రలో ఆవుపాలు పోసి గోమయంతో చేసిన పిడకలపై ఉంచి కొత్త బియ్యం, కొత్త బెల్లంతో పరమాన్నం వండుతారు. ఇలా పాలు పొంగించడం ఆ ఇంటి అభివృద్ధికి సంకేతంగా భావిస్తారు. ఈ విధంగా పిడకల మీద వండిన పరమానాన్ని సూర్యదేవునికి నైవేద్యంగా సమర్పిస్తారు. చిక్కుడు ఆకులతో రధాన్ని తయారుచేస్తారు. ఈ విధంగా సూర్యారాధన అయిన తరువాత ఆదిత్యహృదయం సూర్యాష్టకం చదివితే సకల పాపాలు తొలగి శుభాలు చేకూరుతాయని పెద్దల నమ్మకం.

**జిల్లేడు ఆకులతోనే స్నానం ఎందుకు చేయాలి :**

జిల్లేడు ఆకును ఆర్కపత్రం అని కూడా అంటారు. రథసప్తమి నాడు జిల్లేడు ఆకులను తలపై ఉంచుకుని స్నానం చేయడానికి కారణం ఈ పర్వదినం శిశిర రుతువులో వస్తుంది. ఈ రుతువులో రథ సప్తమి రోజు నుండి సూర్యుని వేడి పెరగడం వల్ల వాతావరణంలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయి. వాతావరణంలో వచ్చే మార్పులకు అనుగుణంగా ఎలాంటి చర్మ సంబంధమైన వ్యాధులు, అనారోగ్యాలు రాకుండా జిల్లేడు ఆకులను ఉపయోగిస్తారు. రేగుపండ్లు, చెరుకు ముక్కల వల్ల మధుమేహం వంటి వ్యాధులు కీళ్లనొప్పులు, హృదయ సంబంధమైన వ్యాధులు తగ్గుముఖం పడతాయని చెబుతారు. సూర్యోదయా నికి ముందే లేచి సూర్య నమస్కారాలు చేయడం వల్ల ఆరోగ్యం సిద్ధిస్తుంది. రథసప్తమినాడు సూర్యారాధన వల్ల మానవుడికి భగవత్ సాక్షాత్కార ప్రాప్తికి పాత్రుణ్ణి చేస్తుందంటారు. కనీసం మాఘ మాసంలో వచ్చే రథసప్తమి నాడైనా ఆ సూర్యుడ్ని పూజిస్తే ఆయన కృప తప్పక లభిస్తుంది.

# సనాతన కాంక్లేవ్ అవార్డు అందుకున్న గీతా వాహిని సంస్థ



వికారాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03): క్షేత్ర స్థాయిలో భగవద్గీతను ప్రజల లో తీసుకు వెళ్లినందుకు రిఫ్లెక్షన్ ఛానెల్ సనాతన కాంక్లేవ్ 2.0-25 అవార్డు ను వికారాబాద్‌కు చెందిన గీతా వాహిని సంస్థకు అందజేశారు. ఆదివారం హైదరాబాద్, నారాయణ గూడలోని కేశవ మెమోరియల్ స్కూల్లోని సనాతన కాంక్లేవ్ అవార్డులను అందజేశారు. సనాతన కాంక్లేవ్ అవార్డు ను గీతా వాహి ని సంస్థ అధ్యక్షురాలు శ్రీదేవికి ప్రముఖ సినిమా మ్యూజిక్ డైరెక్టర్ ఆర్పీ పట్నా యక్ చేతుల మీదుగా అందజేశారు. అధ్యక్షురాలు శ్రీదేవి తోపాటు ఉపాధ్యక్షు రాలు లావణ్య, ప్రధాన కార్యదర్శి జయశ్రీ, కోశాధికారి వరలక్ష్మి, సభ్యులు మధూరి, ఝాన్సీ రాణి, కరుణ, సరళ, లక్ష్మి కార్యక్రమంలో పాల్గొన్నా రు. ఈ సందర్భంగా గీతా వాహిని అధ్యక్షురాలు శ్రీదేవి మాట్లాడుతూ... 2017 నుంచి గీతా హహిని ఆధ్వర్యంలో ఆనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఉచిత భగవద్గీత శిక్షణ తరగతులను వివిధ కాలనీలల్లో 21 వరకు నిర్వహించామన్నారు. ఈ శిక్షణ తరగతులలో 1000 మంది వరకు మహిళలు నేర్చుకున్నారని చెప్పారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు 15 శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. 500 విద్యార్థులు శిక్షణ పొందినట్లు చెప్పారు. గీతా ప్రచారంలో భాగంగా ప్రతి సంవత్సరం ఆషాడం మాసంలో పలు దేవాలయాలలో గీతా పారాయణం చేస్తున్నట్లు వివరించారు. ప్రతి ఏకాదశి వికారాబాద్ శివాజీ నగర్ గణేష్ కట్ట పై పారాయణం చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు వందల సంఖ్యలో 2018లో యాదగిరి గుట్ట, 2024లో ముచింతల్, 2023లో కురుక్షేత్రం (ఢిల్లీ ), 2024 లో అయో ధ్యలలో సంపూర్ణ గీతా పారాయణం చేయడం జరిగిందని చెప్పారు. 2019లో సహస్ర గళ గీతా పారాయణం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సత్య భారతి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరిగిందని వివరించారు. తమ యొక్క కార్యక్ర మాలను గుర్తించి రిఫ్లెక్షన్ ఛానెల్ అధినేత అమోఘ్ దేశపతి కి ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. తనకు సహకరించిన గీతా వాహిని సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తి తో ఇక ముందు కూడా గీతా వాహిని సంస్థ తరపున కార్యక్రమాలు చేపడుతామని ఆమె పేర్కొన్నారు.




# అక్షరాలు దిద్దిన చిన్నారులు



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 03): వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్కల జడ్పీహెచ్ స్కూల్‌లో సోమవారం అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా జరిగింది. వసంత పంచమి సందర్భంగా గ్రామంలోని మూడు సంవ త్సరాల చిన్నారులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో గ్రామ ఆలయ అర్చకులు సంగమేష్ పంతులు చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. చిన్నారుల చిన్ని చేతులతో అక్షరాలు దిద్దించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉన్న సరస్వ తి విగ్రహానికి వసంత పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులకు మంచి భవిష్యత్ ప్రసాదించాలని సరస్వతి మాతకు చిన్నారుల తల్లిదండ్రులు మొక్కుకున్నారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్లు మంగలి లక్ష్మి,లక్ష్మి, గ్రామస్తులు మంగలి రామకృష్ణ, సుదగల్ల వెంకటేష్, రఘుపతి, నల్ల శ్రీనివాస్, నాగేష్,సురేష్,మల్లేష్ తదితరులు ఉన్నారు.

## శుక్రవారం లక్ష దప్పులు... వెయ్యి గొంతులు మోగాలి

- డబిల్ పురం పరశురాం మాదిగ
- లక్ష డబ్బులు వెయ్యి గొంతుకల పోస్టల్ విడుదల



**లక్ష డబ్బులు వెయ్యి గొంతుకల పోస్టల్ విడుదల చేస్తున్న పరుశురాం మాదిగ**

మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 3) :శుక్రవారం రోజు లక్ష దప్పులు... వెయ్యి గొంతులు మోగేలా ప్రతి ఒక్క మాదిగ బిడ్డ ముందుకు రావాలని ఎమ్మార్పీఎస్ మేడ్చల్ మండల అధ్యక్షుడు డబిల్ పూర్ పరశురాం మాదిగ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముప్పై సంవత్సరాల పోరా టం మంద కృష్ణ మాదిగ అన్న నాయకత్వంలో జరిగిందని ఆ పోరాట ఫలి తమే సుప్రీం కోర్ట్ వర్గీకరణ సామజిక న్యాయమని, రాష్ట్రాలు వర్గీకరణ చేసుకునే హక్కు ఉందని తీర్పు ఇచ్చిందని ఇందుకు కొంత మంది స్వార్థప రులు వర్గీకరణ వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని దాన్ని కుట్రలు తిప్పి కొట్టేలా ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రానున్న శుక్రవారం (ఫిబ్రవరి 7న) జరిగే లక్ష దప్పులు... వెయ్యి గొంతులు మోగాలని ఏర్పాటు చేసే సదస్సులను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొమ్ము రాంచందర్ మాదిగ, ఎర్రోళ్ల యాదయ్య మాదిగ, బ్రాహ్మణపల్లి సుదర్శన్ మాదిగ, ఎర్రవల్లి బాలనర్సింహా మాదిగ, జీడిపల్లి శివకుమార్ మాదిగ, జీడిపల్లి రామకృష్ణ మాదిగ, ఎర్ర బాలకృష్ణ మాదిగ, శంభు ప్రభాకర్ మాదిగ, బాబు మాదిగ, నర్సింగరావు మాదిగ, సాయిలన్న మాదిగ, చందర్ మాదిగ, మహేందర్ మాదిగ, నర్సింగ్ మాదిగ, యాదగిరి మాదిగ, రమేష్ బాబు మాదిగ, వీరేష్ మాదిగ, మనోజ్ మాదిగలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కీసర పోలీస్ స్టేషన్ నూతన సీఐకి సన్మానం




కీసర, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి, 03):కీసర పోలీస్ స్టేషన్‌కు కొత్తగా బాధ్యత లు స్వీకరించిన సీఐ కస్పరాజు శ్రీనివాస్ ను,సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు లను 15వ వార్డు మాజీ కౌన్సిలర్ మాది రెడ్డి వెంకట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండి న్యాయసంస్థలను మరింత బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మాజీ వార్డ్ సభ్యులు గౌరక్క సత్యం, సాగర్, రాపోలు ప్రవీణ్ పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో తెలంగాణపై కేంద్రం వివక్ష తగదు

## – రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు, టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహ్మారెడ్డి



రంగారెడ్డి జిల్లాప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 03): కాంగ్రెస్ పాలిత రాష్ట్రమైన తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం సవతితల్లి ప్రేమచూపుతూ బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం చేసిందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు, టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహ్మారెడ్డి ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలపై చిన్నచూపు వీడి అన్ని రాష్ట్రాలకు రాజ్యాంగబద్ధంగా నిధులు కేటాయించాల్సిన అవసరముందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణపై వివక్ష చూపి నిధుల కేటాయింపులో అన్యాయం చేసినందుకు నిరసనగా టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ పిలుపుమేరకు సోమవారం డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లాలోని వివిధ నియోజకవర్గాల శాసనసభ్యులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, పిసిసి సభ్యులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ప్రాధాన్యతనివ్వకపోగా రాష్ట్ర సమస్యలు, అభివృద్ధి అంశాలను పట్టించుకోలేదని విమర్శించారు. స్థూల దేశీయోత్పత్తి(జీడీపీ)కి 5శాతం వాటాను అందిస్తున్న తెలంగాణను కేంద్రం నిర్లక్ష్యం చేసిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రం నుంచి రూ.26 వేల కోట్ల పన్ను ఆదాయం కేంద్రానికి వెళ్లిందని, 8 మంది బీజేపీ ఎంపీలను తెలంగాణ గెలిపించి పంపించిందని గుర్తుచేశారు. అయినా తెలంగాణకు ప్రధాని మోదీ ద్రోహం చేశారని విమర్శించారు. ఈ బడ్జెట్‌లో కేంద్ర సెస్‌లను మరింత పెంచుకుందని, దానివల్ల రాష్ట్రాల పన్నుల వాటాలు తగ్గే ప్రమాదముందని నర్సింహ్మారెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. కేంద్ర సౌజన్య పథకాలపై రాష్ట్రాలు ఆధారపడేలా నిధులు పెంచిందని, సీఎస్ఎస్‌లను రాష్ట్రాలు వర్తింపజేసుకోవాలా లేదా అన్న స్వయం నిర్ణయాధికారాన్ని కేంద్రం విస్మరించిందని ఆయన విమర్శించారు. అదేవిధంగా నిరసన కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక కేంద్ర సహాయమంత్రి, మరో కేంద్రమంత్రి ఉండి ఎలాంటి ప్రయోజనం లేదని వారు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామిరెడ్డి మాట్లాడుతూ మూసి ప్రక్షాళన చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామంటే అడ్డుపడే బిజెపి ఎంపీలు బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం జరిగితే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు మూసి ప్రాంతంలో పడుకుంటామని ప్రగల్భాలు పలికిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఢిల్లీ వెళ్లి అక్కడ పడుకొని రాష్ట్ర సమస్యలను, రాష్ట్రానికి రావాల్సిన నిధులను ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. ప్రధాని మోడీ దేశానికి ప్రధానియా లేక ఉత్తరాది రాష్ట్రాలకు మాత్రమే ప్రధానమంత్రా అని అనుమానం వ్యక్తం చేశారు. ఎక్కడ ఎన్నికలు ఉంటే ఆ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయించారని ఆందోళన వ్యక్తం చేశారు. బడ్జెట్లో తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయానికి చిత్తశుద్ధిగా 8 మంది బిజెపి ఎంపీలు రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన నిధులను తీసుకురాని అసమర్థులు బిజెపి ఎంపీలని విమర్శించారు. ఇట్టి సమస్యపై పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ఆలిండియా కాంగ్రెస్ కమిటి దృష్టికి తీసుకెళ్ళి ఢిల్లీ రాజధానిలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్‌బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీసింగ్, జిల్లా గ్రంథాలయ కమిటీ అధ్యక్షులు ఎలుగంటి మధుసూధన్‌రెడ్డి, ఎల్‌బినగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, నార్సింగ్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు వేణుగౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, పిసిసి జనరల్ సెక్రటరీలు వేణుగౌడ్,గజ్జి భాస్కర్, పిసిసి సభ్యులు దేపా భాస్కర్ రెడ్డి, పిసిసి సభ్యులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి , టీపీసీసీ స్పోక్స్ పర్సన్ యోగేశ్వర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, బడంగ్‌పేట్ మాజీ మేయర్ పారిజాత, మాజీ కార్పొరేటర్ శాలిని, ఇబ్రహీంపట్నం సీనియర్ కాంగ్రెస్ నాయకులు శేఖర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కిషన్ నాయక్, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్‌యాదవ్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు సమత, సుగుణ, హర్షలత, జిల్లాలోని వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, డివిజన్ ప్రెసిడెంట్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో మురుగు కాలవ పరిస్థితి ఇంతేనా?

- కాలువ పూడికతీత లేక స్థానికులు తీవ్ర అవస్థలు
- దుర్వాసనతో దోమల స్వైర విహారం జ్వరాల బారిన ప్రజలు
- ఆనవాళ్లు కోల్పోతున్న చారిత్రాత్మక నేపథ్యం ఉన్న కాలువ
- అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలి



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03) : శంషాబాద్లోని మధురానగర్ లో ఓపెన్ డ్రైనేజీనాల దుస్థితిపై స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. శంషాబాద్ పురపాలక పరిధిలోని ఎంతో చారిత్రక ప్రాధాన్యత కూడిన కాలువ నేడు శిథిలావస్థకు చేరుకుంది కాలువ అనవాళ్లు కోల్పోయి ప్రవాహం లేక దుర్గంధంతో ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండి దుర్గందపు వాసన వెదజల్లుతూ దోమలకు మూగజీవాలకు ఆవాసంగా మారింది. ప్రజాప్రతినిధులు ఇటు అధికారులు పట్టించుకోకపోవడంతో స్థానికులు మండిపడుతున్నారు. ఎంతో చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఫిరంగినాల కాలువ గతంలో సాగునీరు అందించిన ఈ కాలువ నేడు అంతర్జాతీయ విమానాశ్రయ రాకతో భూములకు రెక్కలు రావడం కోట్ల విలువ చేస్తుండడంతో పంట చేలు రియల్ ఎస్టేట్ తో భూముల ధరలకు రెక్కలు వచ్చి ఆకాశ హార్మ్యాలకు నిలయంగా మారింది. ఈ ప్రాంతంలో గజం 60 70 వేలు ఉంది అంటే అతిశయోక్తి కాదు. అయితే

చుట్టూ అపార్ట్మెంట్లు అద్దాల మేడల మధ్య దుర్గంధపు వెదజల్లుతూ కాలనీవాసులను ఉక్కిరిబిక్కిచేస్తుంది కాలువ . మధుర నగర్ అర్బీ నగర్ నుండి వెళుతున్నటువంటి ఈ కాలువ పట్టణంలో పలుచోట్ల పూర్తిగా కబ్జాల గురై



అక్కడ అక్కడ ఆనవాళ్లు కోల్పోయి ఉన్న ప్రవాహం లేక వ్యర్థాలతో నిండుకొని దుర్గంధంతో దోమలకు ఈగలకు మూగజీవాలకు ఆలవాలంగా మారింది.

అంతర్జాతీయ విమానాశ్రయం రాకతో శంషాబాద్ రూపురేఖలు మారిపోయాయి దీంతోపాటు భూములు ధరలకు రెక్కలు వచ్చాయి వ్యవసాయ ఆధార భూములు కాసులు కురిపిస్తుండడంతో ప్రకృతి సిద్ధంగా ఏర్పడ్డ కుంటలు చెరువులు మాయమవుతున్నాయి. నిజాం నవాబుల కాలంలో వ్యవసాయానికి అనుకూలంగా ఏర్పాటుచేసిన ఫిరంగినాల వందల కిలోమీటర్లు ప్రవహించి వేల ఎకరాల భూములకు సాగునీరు అందించిన కాలువ చివరగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో చెరువులో కలుస్తున్నటువంటి ఈ కాలువ ఎంతో ప్రాధాన్యత సంస్కరించుకుంది అప్పట్లో. కానీ నేడు చిక్కి శిథిలమై ఆనవాళ్లు కోల్పోయి దుర్గంధంతో నిండి చుట్టుపక్కల నివసిస్తున్నటువంటి కాలనీలకు అక్కడి ప్రజలకు నరక కూపంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో స్థానికుల ఫిర్యాదుల మేరకు పూడీక తీత పనులు చేపట్టినా తర్వాత ఎలాంటి పనులు చేపట్టకపోవడంతో పూర్తిగా వ్యర్థాలతో నిండిపోయి ఆందోళన కలిగించే విధంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. కాలనీల మధ్య ఈ కాలువ పూర్తిగా వ్యర్థాలతో నిండిపోయి దోమలకు ఈగలకు విష కీటకాల కు అను వుగా ఉండడంతో కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూడికతీత పనులైనా చేపడితే కొంతలో కొంతవరకైనా ప్రయోజనం ఉంటుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం అయితే దోమల బాధతో బయటికి రాలేని పరిస్థితి నెలకొంటుందని ఇక మూగజీవాల సంగతి అంతే లేదని ముఖ్యంగా కాలనీల మధ్య కుక్కలు పందులు గుంపులు గుంపులుగా తిరుగుతూ కాలనీ మధ్యనే తీష్ట వేస్తున్నాయని దీంతో అనారోగ్యాలకు గురవుతున్నామని వాపోతున్నారు. సాయంత్రం సమయంలో ఫాగింగ్ నిరంతర ప్రక్రియ గా కొనసాగాలని స్థానికులు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్యే యాదయ్య గన్ మెన్ మృతి







శంకరపల్లి మేజర్ న్యూస్ (జనవరి 3) రోడ్డు ప్రమాదంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య గన్మెన్ శ్రీనివాస్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్ గ్రామానికి చెందిన ఏ ఆర్ కానిస్టేబుల్ ముత్తంగి శ్రీనివాస్ (31) ఆదివారం రాత్రి సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం వెలిమల గ్రామమైన తన అమ్మమ్మ దగ్గరకు పని నిమిత్తం బైక్ పై బయలుదేరాడు. వెలిమల తండా వద్ద అర్ధరాత్రి రోడ్డుపై అడవి పంది ఢీకొని శ్రీనివాస్ బైక్ పై నుండి కింద పడ్డాడు. తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతుడు శ్రీనివాస్ వికారాబాద్ జిల్లాలో ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్ గా పనిచేస్తుండగా, అతని ప్రభుత్వం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కు గన్మెన్ గా నియమించింది. ఎమ్మెల్యే యాదయ్య వద్ద మృతుడు శ్రీనివాస్ గత నాలుగు సంవత్సరాలు నుండి గన్మెన్ గా పనిచేస్తున్నాడు. కాగా బీడీఎల్ బానూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా శ్రీనివాస్ మృతి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యాదయ్య సోమవారం పటాన్చెరువు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి, పోస్టుమార్టం అయ్యేవరకు అక్కడే ఉండి, మృతుడి సొంత గ్రామమైన బుల్కాపూర్ కి తీసుకువచ్చి, మృతుని కుటుంబీకులను పరామర్శించారు. మృతుని కుటుంబానికి రూపాయలు 50,000 ఆర్థిక సహాయం అందజేశారు. మృతునికి ప్రభుత్వం అధికార అంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. వికారాబాద్ జిల్లాకు చెందిన ఏఆర్ డిఎస్పి వీరేష్ నేతృత్వంలో ఇద్దరు సిఐలు, నలుగురు కానిస్టేబుల్లు బుల్కాపూర్ కి వచ్చి మృతుడికి గాల్లోకి మూడు మార్లు కాల్పులు జరిపి,మృతునికి గౌరవ వందనం చేసి నివాళులర్పించారు. శ్రీనివాస్ మృతితో బుల్కాపూర్ గ్రామమంతా విషాద ఛాయలు అల్ముకున్నాయి.

## వ్యక్తిపై దాడిచేసి గాయపర్చినవారిపై కేసు నమోదు

నందిగామ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 03): నందిగామ మండల పరిధిలోని పిట్టలగూడెంకు వెళ్ళు దారిలో ఈనెల 2న కుమ్మరి కృష్ణ అనే వ్యక్తిపై దాడిచేసి గాయపర్చినవారిపై కేసు నమోదుచేసినట్లు నందిగామ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. ప్రసాద్ తెలిపారు. కేసుకు సంబంధించి సి.ఐ తెలిపిన వివరాల ప్రకారం కుమ్మరి కృష్ణ అనే వ్యక్తి ఈనెల2న రాత్రి అందాజా 8గంటల సమయంలో బుర్రి నరేందర్‌రెడ్డి అనే వ్యక్తిని పిట్టలగూడెం దారిలో ఉన్న వెంచర్ వద్ద కలువడానికి వెళ్ళి రాత్రి 9గంటలకు తిరిగి ఇంటికి వస్తుండగా మార్గమధ్యంలో శ్రీశైలం, మహేందర్, ప్రవీణ్, ప్రమోద్, కృష్ణలతో పాటు మరికొందరు దాడిచేసి తీవ్రంగా గాయపర్చినట్లు బాధితుడు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సి.ఐ వెల్లడించారు. ఈ మేరకు ప్రాథమిక విచారణ అనంతరం కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## సీతారామారావు రచన 'విచిత్రాలు' పుస్తకావిష్కరణ

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : శ్రీమానస ఆర్ట్ థియేటర్స్,జీయస్ఆర్,ఫ్రెండ్స్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో 'విచిత్రాలు'గ్రంథావిష్కరణ సభ త్యాగరాయగానసభలో నిర్వహించారు.. ' నా కోసమే నీవున్నదీ..'శీర్షికన ఈ సందర్భంగా సినీసంగీత విభావరి నిర్వహించారు..గట్టుపల్లి సీతారామరావు రచించిన పుస్తకం ఇది.నేటినిజం పత్రిక సంపాదకులు బైసదేవదాసు,ఆచార్య టి.గౌరీశంకర్(పూర్వ రిజిస్ట్రార్ , తెలుగు విశ్వవిద్యాలయం). బండారుపల్లి రామచంద్రరావు మానస అధ్యక్షులు, డా.లలిత వాణి రఘుశ్రీ(కీర్తిపురస్కార గ్రహీత , సంస్థ కార్యదర్శి ), జీయస్ఆర్,ఫ్రెండ్స్ ఈవెంట్స్ కార్యదర్శి పుస్తకరచయిత సీతారామారావులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ గ్రంథాన్ని రఘుశ్రీకి అంకితమిచ్చారు రచయిత సీతారామారావు.

## మనోహరంగా బాలల నృత్యాలు

ముషీరాబాద్, మేజర్‌న్యూస్ : బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు విక్కీమాస్టర్ ఆధ్వ ర్యంలో భారత రత్న టాటా సంస్మరణలో ఐకాన్ అవార్డును ప్రదానం చేసారు.